# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 18, జనవరి 2024 | 16 పేజీలు




## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రికలు

### మంత్రి కొండా సురేఖ



16లో...

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధి పత్రికలని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాటి పాత్ర కీలకమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుదవారం రాత్రి హన్మకొండలోని మంత్రి నివాసంలో వార్త తెలుగు దినపత్రిక 2024 సంవత్సర

వివరాలు 2లో..

## డీఎస్సీపై ప్రభుత్వం స్పష్టత

# మెగా ఆశలు



- పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు
- జిల్లాలో 477 పోస్టుల ఖాళీ


ప్రభాతవార్త, వరంగల్ : ఆరేళ్ల తర్వాత మెగా డీఎస్సీపై రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుండడంతో ఉపాధ్యాయ శిక్షణను పూర్తి చేసిన అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వ హించనున్నట్లు ప్రకటించడంతో నిరుద్యోగ అభ్యర్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. గత కొంత కాలంగా టీఆర్టీ, డీఎస్సీ నిర్వహించకపోవడంతో వందల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2007లో నిర్వహించిన ఉపాధ్యాయ నియామక (టీఆర్టీ) పరీక్ష అనంతరం గత ఏడాది మరోసారి అప్పటి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహణకు కసరత్తు ఫలించకపోవడంతో అభ్యర్థుల్లో నిరాశ చెందారు.

**పుస్తకాలతో కుస్తీ..**

కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం డీఎస్సీ నిర్వహణకు కసరత్తు ప్రారంభించడంతో జిల్లాలోని డీఎడ్, బీఎడ్ శిక్షణ పొందిన అభ్యర్థులు కొలువులే లక్ష్యంగా పుస్తకాలతో కుస్తీపడుతున్నారు. వందల సంఖ్యలో యువత సొంత గ్రామాలను వదిలి పట్టణాలకు వచ్చి గ్రాంథాలయాలు, కోచింగ్ కేంద్రాల్లో సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే పలు ధపాలుగా గత ప్రభుత్వం టీచర్ల పోస్టుల భర్తీపై చేసి ప్రకటనలతో చాలా మంది అభ్యర్థులు నెలల సన్నద్ధమయ్యారు. గత సెప్టెంబర్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలతో పాటు ఇది వరకే టెట్ అర్హత సాధించి కొలువులకు ఎంపిక కానీ 477 మంది పైగానే ఉన్నారు. గత ప్రభుత్వం టీఆర్టీ నిర్వ హించేందుకు ప్రకటనలు జారీ చేసి దరఖాస్తుల ప్రక్రియ కొనసా గుతుండగానే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పరీక్షలు జరగలేదు.

**జిల్లాలో 477 పోస్టులు ఖాళీ..**

వరంగల్ జిల్లాలో మొత్తం 477 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిలో స్కూల్ అసిస్టెంట్లు 268, భాషా పండింతులు 21, వ్యాయామ ఉపాధ్యాయులు 6, సెకండరీ గ్రేడ్ టీచర్ల ఖాళీలు 182 ఉన్నాయి. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 5,089 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గత సంవత్సరం ఆగస్టులో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. వీటిలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 1,739, భాషా పండి తులు 611, వ్యాయామ ఉపాధ్యాయులు 164, సెకండరీ గ్రేడ్ టీచర్లు 2,574 ఉన్నాయి.




2 పేజీలో...

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం

# సిద్ధం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ

- నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే మీదే బాధ్యత
- గతంలో కంటే ఈ సారి పనులు బాగుండాలి
- సెక్టోరియల్, నోడల్ అధికారులు, ఏరియాల వైస్‌గా పనిచేయాలి
- ఈ సారి జాతరను సమర్థవంతంగా నిర్వహించాలి
- దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ
- శిశు సంక్షేమం, పీఆర్ శాఖల మంత్రి సీతక్క



2 లో..

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్యాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటు కోసం దరఖాస్తు చేసుకునే పట్టభద్రుల దరఖాస్తులను ఏఈఆర్వోలు పరిశీలించి విచారణ చేసి నిర్ధారించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ అన్నారు. బుదవారం సాయంత్రం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాల్‌లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, గ్రాడ్యూయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలపై జిల్లాలోని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్(ఏఈఆర్వోలు), (ఏఈఆర్వోలు), తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు డిస్ట్రిక్ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఫారం 18 ద్వారా గ్రాడ్యుయెట్లు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పరిధిలో డిగ్రీ, డిప్లమా, తత్సమాన విద్యార్హత కలిగిన గ్రాడ్యుయేట్లు



16 పేజీలో

## పనుల్లో నిర్లక్ష్యాన్ని......

# సహించేది లేదు

మేడారం, ప్రభాతవార్త : భక్తుల కోసం చేపట్టిన పనులన్ని ఆలస్యం చేయకుండా విధించిన గడువులోగా పూర్తి చేయాలి లేకపోతే సహించేది లేదన్నారు. రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క హెచ్చరించారు. దేవాదాయ శాఖ డైనింగ్ హాల్‌లో ఆయా శాఖల అధికారులతో సమీక్షను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన జరిగిన సమీక్షలో 9 శాఖల అధికారులను చేపట్టిన పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య పనులు త్రాగునీటి పనులు జంపన్నవాగులో ఇసుక చదును, నల్లాల ఏర్పాటు, గద్దెల పరిసరాల్లో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు దగ్గర పడ్డాయని అధికారులు మంత్రుల దృష్టికి తెచ్చారు. అదేవిధంగా చిన్న చిన్న పనులు వెనుకపడ్డాయని అధికారులు తెలిపారు. జనవరి చివరి వారంలోగా పనులు పూర్తి అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ బుధ, గురు వారాలు..

# మోగా ఆశలు

మొదటి పేజీ తరువాయి :

**పదోన్నతులతో ..**

మోగా డీఎస్సీ నిర్వహిస్తే జిల్లాలో పోస్టులు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఉపాధ్యాయ పదోన్నతులతో పాటు ఉద్యోగ విరమణతో ఏర్పడిన ఖాళీల వంటి వాటితో ఖాళీల సంఖ్య పెరిగే అవకాశముంది. అలాగే బడిలేని ఊరు ఉండొద్దని, మూతపడిన పాఠాలలను తెరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించారు. దీంతో కూడా ఖాళీ పోస్టులు పెరిగే అవకాశం ఉంది.

**మూతపడిన వాటికి పూర్వ వైభవం..**

గ్రామాల్లో మూసివేసిన పాఠశాలకు పూర్వ వైభవం దక్క నుంది. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు జీరో ఎన్రోల్మెంట్ ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అధికారులు మూసివేశారు. కానీ, ప్రతి గ్రామంలో పాఠ శాల ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిందతోన మూతబడిన పాఠశాలలు తెరుచుకోను న్నాయి.

**త్వరగా డీఎస్సీ వేయాలి**
**: కె.రాజన్‌బాబు, వరంగల్**

గతంలో డీఎస్సీ రాసినా కొద్దిపాటి తేడాతో ఉద్యోగం రాలేదు. గత ఏడాది టీఆర్టీ నోటిఫికేషన్‌తో ఎలాగైనా ఉద్యోగం సాధించాలని కష్టపడ్డా ఆ పరీక్షల నిర్వహణ జరగలేదు. అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పడంతో నమ్మ కంతో రోజుకు 10 గంటలు చదువు తున్నాను. ప్రకటనకే పరిమితం కాకుండా ప్రభు త్వం త్వరగా డీఎస్సీ నిర్వహించాలి.

**ప్రభుత్వ ప్రకటన రాగానే : డి.వాసంతి, వరంగల్ డీఈఓ**

డీఎస్సీ కోసం ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే ప్రక్రియ ప్రారంభిస్తాం. ఇప్పటికే ఖాళీ పోస్టుల వివరాలు ఎంఈఓల నుంచి తెప్పించాం. ఎప్పుడు నోటిఫికేషన్ వేసినా అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నాం.

**వరంగల్ జిల్లాలో మొత్తం పోస్టులు : 477**

| | |
|---|---|
| స్కూల్ అసిస్టెంట్లు | : 268 |
| భాషా పండితులు | 21 |
| వ్యాయామ ఉపాధ్యాయులు | : 06 |
| సెకండరీ గ్రేడ్ టీచర్ల ఖాళీలు | : 182 |

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి :

ఓటు కోసం ఆఖరు గడువు ఫిబ్రవరి 6వ తేది అని గడువులోగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కోసం ఆయా మండలాల పరిధిలో తహసీల్దార్ కార్యాలయల్లో పట్టభద్రులు తమ విద్యార్హత ధృవపత్రాల జిరాక్స్ ప్రతులపై గెజిటెడ్ అధికారితో సంతకం చేసి అందజేయాల్సి ఉంటుంద న్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లో గ్రాడ్యు యేట్స్ అందజేసిన దరఖాస్తులను ఏఈఆర్వోలు ఆధార్‌కార్డుతో పాటు విద్యార్హత పత్రాల జిరాక్స్‌లు గెజిటెడ్ అధికారి చేత సంతకం చేయించారా లేదా అనేది పరిశీ లించాల న్నారు. వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో బీఎల్వో



లతో కలిసి ఏఈఆర్వోలు విచారణ చేసి నిర్ధారించి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్లో కూడా దరఖాస్తులు వస్తున్నాయని వాటిని కూడా ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీ లించాల న్నారు. కారణాలు లేకుండా ఏ ఒక్క దరఖాస్తు తిరస్క రించ కూడదన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కోసం దరఖాస్తుకు ఆఖరి తేది ఫిబ్రవరి 6వ తేదిన కనుక, వచ్చిన దరఖాస్తులను పరిశీలించి విచారణ చేసి ఏఈఆర్వోలు తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఫిబ్రవరి 24వ తేదిన ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ ఉంటుందని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సంబంధించి ఫిబ్రవరి 24వ తేది నుండి మార్చి 14వ తేది వరకు ఉంటాయన్నారు. తుది ఓటరు జాబితా ఏప్రిల్ 4వ తేదిన ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో హనుమ కొండ, వరకాల ఆర్డీవోలు ఎల్.రమేష్, కే.శ్రీని వాస్, మాస్టర్ ట్రైనర్లు జిల్లాలోని వివిధ మండ లాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు అధి కారులు పాల్గొన్నారు.

# బస్టాండేమో అలా, బస్సులేమో ఇలా..!

**రోడ్లపైనే ప్రయాణీకుల పడిగాపులు**
**బస్టాండులోకి వెళ్లని బస్సులు**
**పట్టించుకోని ఆర్టీసి అధికారులు**

*గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త*

లక్షలు వెచ్చించి లక్షణంగా నిర్మించిన బస్టాండ్ ప్రాంగణం అందుబాటులో ఉండి కూడా ఆర్టీసి బస్సులు రోడ్లకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా ప్రయాణీకులు కూడా తప్పని పరిస్థితుల్లో బస్సుల కోసం రోడ్లపైనే పడిగాపులు పడుతున్నారు. ఎంతో కాలంగా ఈ సమస్య ఇక్కడ వెంటాడుతున్నా దానికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఆర్టీసి అధికారులు పట్టింపు లేని ధోరణి ప్రదర్శిస్తున్నారు. పట్టణ నడిబొడ్డున ఎంతో విలువైన విశాలమైన స్థలంతో ఉన్న





బస్టాండు పూర్తి నిరాదరణకు గురవుతున్నదంటే అతిశ యోక్తి కాదు. ఇది గూడూరు మండల కేంద్రంలో నెలకొని ఉన్న పరిస్థితి. మానుకోట-నర్సంపేట జాతీయ రహదారిపై ఉన్న గూడూరు మండల కేంద్రంలో వచ్చిపోయే బస్సులు ఎక్కాలంటే ప్రయాణీకులు రోడ్డుకు రెండువైపులా వేచి ఉండాల్సిందే. రహదారి పక్కనే అత్యంత విలువైన విశాలమైన స్థలం దాదాపు నలభై సంవత్సరాల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో తెలుగు ప్రయాణ ప్రాంగణం పేరుతో నిర్మించిన ఈ బస్టాండ్ కొన్ని సంవత్సరాల పాటు సక్రమ నిర్వహణతోనే కొనసాగింది. ఆర్టీసి వారి పట్టింపులేని ధోరణి కారణంగా ఆ తర్వాత క్రమంగా నిరాదరణకు గురవుతు వస్తున్నది. అప్పుడప్పుడు మరమ్మతుల పేరుతో బస్టాండ్ ప్రాంగణానికి మెరుగులు దిద్దు తున్నప్పటికీ దానిని ఉపయోగంలోకి తేవడంలో మాత్రం ఎప్పటికప్పుడు అధికారులు విఫల మవుతు న్నారు. తాజాగా కొన్ని లక్షల నిధులు వెచ్చించి బస్టాండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మా ణంతో పాటు పలు అభివృద్ధి పనులు చేసారు. ఇవన్నీ బాగానే ఉన్నా బస్సులు మాత్రం ప్రాంగణం లోకి వెళ్లడం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే అప్పుడప్పుడు మాత్రం ఓ ఉద్యోగిని పెట్టి బస్సులను లోనికి మళ్లిస్తున్నారు. అది కూడా మూన్నాళ్ల ముచ్చటగానే ముగించే స్తున్నారు. ఆ తర్వాత పరిస్థితి యదావిధిగా తయారవుతున్నది. వేగం పెరిగింది. రోడ్లపై బస్సుల కోసం వేచి చూసే ప్రయాణీకులకు ఇది ఎప్పుడు ఏ ప్రమాదం తెచ్చి పెడుతుందోనన్న ఆందోళనను కూడా పలువురు వ్యక్తం చేస్తున్నారు.

**ఆర్టీసి బస్సులనే ఎక్కే అవకాశం ఉన్నా....**

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలంతా ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. దీంతో బస్టాండ్ ప్రాంతాల్లో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించే పరిస్థితి తగ్గింది. గూడూరు విషయానికొస్తే రోడ్లపై నిలిపి ప్రయాణీకులను తీసుకువెళ్లే ప్రైవేటు వాహనాలతో పోటీ పడే క్రమంలో గతంలో ఆర్టీసి బస్సులను కూడా రోడ్లపైనే నిలిపి ప్రయాణీకులను ఎక్కించాల్సిన పరిస్థితి ఉండేదని, అందువల్ల బస్సులు బస్టాండ్‌లోకి వెళ్లే పరిస్థితి ఉండేది కాదని కొన్ని సందర్భాల్లో ఆర్టీసి వారు సమర్థించుకున్న సంఘటనలు ఉన్నాయి. అయితే ఇప్పుడు ఈ వ్యవహారం ఇందుకు భిన్నంగా మారింది. మహిళలంతా ఆర్టీసి బస్సుల కోసమే ఎదురు చూస్తున్న క్రమంలో బస్సులను బస్టాండ్‌లోకి మళ్లించడంలో ఇబ్బందులేమున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



బస్సులు బస్టాండ్‌లోకి వెళితే ప్రయాణీకులు కూడా తప్పని పరిస్థితిలో బస్టాండ్ ప్రాంగణం లోనే ఎదురు చూసే అవకాశం ఉందని అంటు న్నారు. ఇది హన్మకొండ-భద్రాచలం ప్రధాన రహదారి కూడా కావడంతో వివిధ డిపోలకు చెందిన ఆర్టీసి బస్సులు పెద్ద సంఖ్యలో ఈ మార్గంలో ప్రతి నిత్యం తిరుగుతున్నాయి.

**బస్టాండ్‌ను ఉపయోగంలోకి తేవాలి....**

గూడూరు నడిబొడ్డున ఉన్న బస్టాండ్ ప్రాంగణాన్ని ఇప్పటికైనా ఉపయోగంలోకి తెచ్చే దిశగా ఆర్టీసి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని మండలవాసులు డిమాండ్ చేస్తున్నారు. బస్టాండ్‌లో శాశ్వతంగా ఒక కంట్రోలర్‌ను ఏర్పాటు చేసి ప్రతినిత్యం ఈ మార్గంలో తిరిగే బస్సుల న్నింటినీ బస్టాండ్ ప్రాంగణంలోకి మళ్లించా లని కోరుతున్నారు. ప్రాంగణంలో చెత్తా చెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాంగణం శుభ్రంగా ఉంచే విధంగా చూడాలని కోరు తున్నారు.

# గంజాయి సరఫరాదారుల అరెస్ట్

**-980గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం**
**-ఇద్దరు నిందితులు రిమాండ్‌కు తరలింపు**
**-వివరాలు వెల్లడించిన ఎస్సై సుధాకర్ దాసరి**

*మహాముత్తారం, జనవరి 17, ప్రభాతవార్త*



మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు మహాముత్తారం మండలంకు గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని తెచ్చి సరఫరా చేస్తుండగా మాటు వేసి మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై సుధాకర్ దాసరి పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు బుధవారం మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లిలో గల శ్రీ శ్రీనివాస మెడికల్ దుకాణం ముందు స్వాధీనపర్చుకున్న గంజాయితో నిందితుల వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా పెంటిపాకకు చెందిన దుర్గం మిలింద్, దుర్గం సతీష్ నగేష్ అనే వ్యక్తులు మహారాష్ట్ర నుండి గంజాయిని తెచ్చి మహాముత్తారం మండలంలోని గ్రామాలలో గంజాయి తాగే వారికి సరఫరా చేయడానికి రాగా ఎస్సై సుధాకర్ దాసరి ఆధ్వర్యంలో పోలీసు బృందం నిందితులను పట్టుకొని పంచుల సమక్షంలో విచారించి వారి వద్ద నుండి 980గ్రాముల గంజాయిని, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనపర్చుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సుధాకర్ దాసరి తెలిపారు.

# నేడు మండల స్థాయి సమీక్షా సమావేశం

*చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేడు మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో భారతి తెలిపారు. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గ్రామ బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ అంచనాలు ప్రతిపాదనల కోసం సమీక్షా ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలన్నారు.

# వసుంధర మహిళ మండలి వీఓ మీటింగ్

*రాయికల్, ప్రభాతవార్త*

మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో వసుంధర మహిళ మండలి ఆధ్వర్యంలో వీఓ సమావేశం, మహిళా సాధికారత బృందం సభ్యులు మహిళలకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మహిళలకరి మిషన్ శక్తి స్కీం, మహిళా సాధికారత, 181-సఖి, 1098చైల్డ్ హెల్ప్‌లైన్, పలు హెల్ప్‌లైన్‌పై వివరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలని 60సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు పెన్షన్ రాకపోయినా, ఇంట్లో పిల్లలు, తల్లిదండ్రులకు బాగా చూసుకోకపోయినా 14567నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వికలాంగుల పెన్షన్, సదరం సర్టిఫికెట్ల కోసం, ట్రైసైకిల్‌ల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నా 155326హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. అనంతరం బేటీ బచావో బేటీ పడావో, వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, ఫైనాన్షియల్ లిటరసీ హేమశ్రీ, సఖి లీగల్ అడ్వైజర్ లావణ్య, వర్కర్ శారద, ఎస్‌హెచ్‌జీ అధ్యక్షురాలు రాధ, సభ్యులు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే బైపాస్ రోడ్ రద్దు చేయాలని వినతి

*కోరుట్ల, ప్రభాతవార్త*

కోరుట్ల -యెఖీన్‌పూర్ గ్రామ పరిధిలో నేషనల్ హైవే బైపాస్ రోడ్‌ను రద్దు చేయాలని కోరుతూ భూనిర్వాసితులు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 5, 6వ వార్డు ప్రజలు మాట్లాడుతూ అట్టి బైపాస్ రోడ్డుతో భూములు నష్టపోతున్నామని, రద్దు చేయని యెడల కోల్పోతున్న భూములకు రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితులు మిట్టపల్లి తిరుపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాఘవరెడ్డి, గంగారెడ్డి, మల్లేశం, సురేష్, నర్సారెడ్డి, లక్ష్మారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎనుకట పంట కాల్వలుండేవట..!

**-పరకాలలో అవి కనుమరుగు!!**

**-ఆ నాలాలు కబ్జాలలో మాయం**

**పరకాల- ప్రభాతవార్త:**

విస్తరిస్తున్న పరకాలలో కబ్జాదారులు మితిమీరిపోయారు. కాదేది కబ్జాకనర్హం అన్న చందంగా చెరువు శిఖాలను, ఆ చెరువులకు సంబంధించిన పంట కాల్వలను సైతం బాహాటకంగా ఆక్రమించేస్తున్నారు. పరకాల ప్రాంతంలో కొన్ని చెరువుల కింద ఉన్న ఆయకట్టు భూములు విస్తరిస్తున్న నివాసాలతో కాలనీలుగా విలసిల్లుతున్నాయి. ఈ క్రమంలో ముందస్తుగానే భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని రాజకీయ నేతలు నామమాత్రపు ధర చెల్లించి ఆ భూములను ఖరీదు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తమ భూమి చెంతనే పంట కాల్వలను కలుపుకొని డిమాండ్‌ను బట్టి అధిక ధరకు ఆ భూమిని విక్రయిస్తున్నారు. అందులో భాగంగా దామెర చెరువుకు చెందిన ఐదు తూముల పంట కాల్వలు(నాలాలు) రూపమే లేకుండా పోయాయి. పరకాల- హుజురాబాద్ ప్రధాన రహదారిలో దామెర చెరువు తూము నాలాలకు సంబంధించిన కల్వర్టులు కేవలం సాక్ష్యంగా మాత్రమే మిగిలి ఉన్నాయి. దామెర చెరువుకు సంబంధించిన ఐదు తూముల్లో మొదటి తూము ప్రస్తుతం సిఎస్ఐ రోడ్డుగా మారిందని నాటి పురప్రముఖులు చెబుతున్నారు. మిగతా నాలుగా తూముల పంట కాల్వలు(నాలాలు) అడ్రస్ లేకుండా ఆక్రమణలతో రూపు మాసి పోయాయని వారు చెబుతున్నారు. నాలాలు కబ్జాకు గురి అవుతుండడం పట్ల ఇటీవల



కాలంలో అధికమైందని పలువురు ఆరోపిస్తున్నారు. ఆక్రమణకు గురి అవుతున్న నాలాలను కాపాడాల్సిన రెవిన్యూ అధికారులు, ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చే పురపాలకులకు ఇదేమి పట్టలేదు. గడ్డి గాలికి పోతేనేమి? వడ్లు వానకు పోతేనేమి? అన్న చందంగా ఆక్రమ నిర్మాణాలకు బేషరతుగా పర్మిషన్‌లు ఇవ్వడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు.

# ధోభిఘాట్ కమ్మేశారు..!

**-ఆ నిర్మాణం కనుమరుగు**

**-ఆనవాళ్లు ఇప్పటికీ పదిలం**

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల పట్టణ రజకుల కోసం దామెర చెరువు శిఖంలో దోభిఘాట్ నిర్మించారు. సర్వే నెంబర్ 508 లో సుమారు 6.30 ఎకరాల భూమిలో నిర్మాణం జరిగింది. అప్పట్లో దామెర చెరువు కింద ఆయకట్టు భూమిలో ఎక్కువగా వరి పంట సాగు చేసేవారు. దాంతో నీరు పడక పరకాల రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న చలివాగు వద్దకు రజకులు బట్టలు ఉతికేవారు. అలాంటి దుస్థితిని గుర్తించిన అప్పటి ప్రభుత్వం 6.18 ఎకరాలు రజకుల కోసం దామెర చెరువు శిఖం ప్రాంతంలో దోభిఘాట్ నిర్మించి ఇచ్చింది.



అయితే ఆ సమయంలో ధోభిఘాట్ కోసం బోరు వేయాల్సి ఉండగా వేయకపోవడంతో అది నిరూపయోగంగా ఉండిపోయింది. అయితే ప్రస్తుతం పట్టా భూముల పేరా ధోభిఘాట్ నిర్మాణాలు జరిగి అదొక కాలనీగా మారిపోయింది. ప్రస్తుతం ఆనవాళ్ల ఉన్న ధోభిఘాట్ నుంచే పరకాల నుంచి సీతారాంపురం వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగింది. ముఖ్యంగా దామెర చెరువు మినిట్యాంక్ బండ్‌గా రూపుదిద్ది సుందరీకరణ పేర చేపట్టిన పనులు ధోబిఘాట్‌ను ఔట్ చేసిందని రజకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కోసం నిర్మించి ఇచ్చిన ధోభిఘాట్‌ను పునరుద్ధరించి నూతనంగా నిర్మాణం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అదే ప్రాంతంలో రజకుల కోసం భవన నిర్మాణం చేయాలని కోరుతున్నారు. ఈ మేరకు తమ డిమాండ్ ప్రభుత్వం పరిశీలించి రజకులకు న్యాయం చేయాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## రైల్వే కన్సల్టేటీవ్ కమిటీ సభ్యుడిగా శంకర్



**చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సంగెం శంకర్ నెక్కొండ రైల్వే స్టేషన్ కన్సల్టేటీవ్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ మేరకు సికింద్రాబాద్ రైల్వే డివిజన్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఐఎస్ఆర్ మూర్తి ఆదేశాలు జారి చేశారు. శంకర్ బిజెపిలో ఉంటూ క్రియాశీలక పాత్ర నిర్వహిస్తున్నారు. పార్టీ అదిష్టానం ఆదేశాలు అమలు చేస్తూ పార్టీ అభివృద్ధికి సహకరిస్తున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రైల్వే బోర్డులో తనకు ఈ పదవి లభించడం ఎంతో గర్వకారణమన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా నియోజకవర్గ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## లీగ్‌రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ న్యాయనిర్ణేతగా దేవేందర్ ఎంపిక



**దుగ్గొండి, జనవరి 17, ప్రభాతవార్త**

మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాలలో పీఈటీగా దేవేందర్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడన్నారు. బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ 7వ, ఇంటర్ సొసైటి లీగ్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ న్యాయ నిర్ణేతగా వరంగల్ జిల్లా నుంచి ఎంపికయ్యారన్నారు. ఈ ఎంపికకు సహకరించిన హన్మకొండ డీవైఎస్ డీవో అశోక్‌కుమార్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శానబోయిన రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి యాదగిరి సుధాకర్, ట్రేజరర్ కందికొండ రాజుకు కృతజ్ఞత తెలిపారు.

## వేముల రోహిత్‌కు ఘననివాళి



**నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త**

సెంట్రల్ యూనివర్సిటి విద్యార్థి యోధుడు వేముల రోహిత్ 8వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బుదవారం రోహిత్ చిత్రపటం ముందు ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ రోహిత్ ఆలోచన విధానం కోసం పనిచేయాలని, ప్రతి యువత ముందుకు రావాలని ఆయన సూచించారు. అనంతరం రోహిత్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, భూషణ్, శ్రీకాంత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత్ వికాస్ సంకల్ప్ యాత్ర

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు భారత్ వికాస సంకల్ప్ యాత్ర జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, స్టేట్ బ్యాంక్ మేనేజర్ సోమ శేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, మెప్మా టిఎంసి మల్లీశ్వరిలు హాజరయ్యారు.

# నేరాలు-దారుణాలు

## బాధిత కుటుంబాలకు శ్రీనుబాబు పరామర్శ



**మహాముత్తారం, జనవరి 17, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామంలో బోయిని మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నిమ్మగూడెం గ్రామ ఉపసర్పంచ్ జనగామ అజయ్ తండ్రి, బొప్పారం సమ్మయ్యలు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలలో రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, సర్పంచ్ కండెల ప్రమీల, ఎంపిపి రత్నం సుబద్ర-సడవలి, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, వైస్ ఎంపిపి గంట ఉమా-దేవేందర్ రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, నాయకులు బౌతు రాజేందర్, దన్‌సింగ్, అటెంట రమేష్, కండెల వినయ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు, రాజయ్యలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు శ్రీనుబాబు పరామర్శ



**కాటారం, జనవరి 17, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ఆయా గ్రామాలలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను బుధవారం ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని చింతకాని గ్రామంలో నిడిగొండ భగవతం, చిదనేపల్లిలో బౌతు అమ్మక్క, మేకల నర్సయ్య కుటుంబాలను శ్రీనుబాబు పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో వారివెంట చింతకాని సర్పంచ్ ఫిరోజ్ ఖాన్(బాబా), చింతకాని, చిదనేపల్లి ఎంపిటీసీలు ఉడుముల విజయారెడ్డి, మహేష్ రవీందర్ రావు, మాజీ ఎంపిటీసీ భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కడారి విక్రమ్, గడవేన దేవేందర్ యాదవ్, మేడిపల్లి కిరణ్, మంత్రి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## తాలం వేసిన ఇంట్లో చోరి



**ఖానాపురం, జనవరి 17, ప్రభాతవార్త**

తాలం వేసిన ఇంట్లో దొంగతనం చేసిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ మాధవ్‌తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన కుసుమ రాధమ్మ కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడకు వెళ్లారు. మంగళవారం రాత్రి తిరిగి రాగా ఇంటికి వేసిన తాలం పగలకొట్టి ఉండటంతో ఇంట్లోకి వెళ్లి చూడగా 11 గ్రాముల బంగారంతో పాటు 20 తులాల వెండి పోయినట్లు కుసుమ రాధమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అధ్వాన్నంగా వ్యవసాయశాఖ పనితీరు

**-పంటల నమోదుపై నిర్లక్ష్యం..రైతులకు శాపం**
**-ఇంచార్జ్ వ్యవసాయాధికారులతో కొనసాగింపు**

**చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలో వ్యవసాయశాఖ పనితీరు అధ్వానంగా మారిందని రైతులు ఆరోపణలు కుప్పిస్తున్నారు. గత మూడేండ్లుగా ఇంచార్జ్ వ్యవసాయాధికారితో ఆశాఖ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ అబాసు పాలవుతుందని రైతులు మండిపడుతున్నారు. ప్రతి వ్యవసాయ సీజన్‌లో కిందిస్థాయి అధికారులు పంటలకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకుని పంటల పట్ల రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ఇందుకు భిన్నంగా వ్యవసాయశాఖ అధికారులు నామమాత్రంగా గ్రామాలను సందర్శించినట్లుగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించడం పరిపాటిగా మారిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్తీ మందులను నివారించేందుకు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయాల్సిన అధికారులు నామామాత్రపు దాడులు జరిపి కమీషన్‌లు పుచ్చుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన వ్యవసాయ శాఖ అధికారి అనారోగ్యం భారినపడడంతో టేకు మట్ల వ్యవసాయాధికారికి చిట్యాల వ్యవసాయాధికారి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రెండు మండలాల శాఖ పనితీరు అధ్వాన్నంగా తయారైందని విమర్శలు గుప్పి స్తున్నారు. పంటల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు సక్రమంగా నమోదు చేయకపోవడం వల్ల పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. తమ ఉత్పత్తులను రైతులు విక్రయించడానికి ఆధార్, బ్యాంకు ఖాతా, విస్తీర్ణం పలు వివరాలను సీసీఐ అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. భూమి ఉన్న రైతులకు సైతం పత్తిపంట వివరాలను అధికారులు సిబ్బంది సక్రమంగా నమోదు చేయకపోవడం వల్ల ఇతర రైతుల భూముల వివరాలను బ్యాంకు ఖాతాలను ఇవ్వాల్సిన దుస్థితి తలెత్తిందని వాపోతున్నారు. బ్యాంకుల్లో జమ అయ్యే డబ్బులు సకాలంలో అందడంలేదని, ఇతర రైతుల అప్పులకోసం అధికారులు అనేక కొర్రీలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల



పరిస్థితి అమ్మబోతే అడవి, కొనబోతే కొరవి అనే చందంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, అధ్వాన్నంగా మారిన మండల వ్యవసాయ శాఖ పనితీరును మెరుగుపరుచాలని, రైతుల పంటల వివరాలను సక్రమంగా నమోదు చేసి, రైతులకు తలెత్తే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈవిషయమై మండల వ్యవసాయాశాఖ అధికారిని వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# బాలికల దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహించాలి

**-సహ చట్టం మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్**

**మల్హర్‌రావు, జనవరి 17, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోతవ్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలరి సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆడపిల్లని మా ఇంటి మహలక్ష్మీ అని, దేవతతో పోల్చుతారని కానీ వాస్తవ పరిస్థితులు చూస్తే ఇందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. నిత్యం వారిపై ఏదో ఒక



రూపంలో దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటా, బయట అనేక ఆంక్షలు ఉంటాయని, ఆడపిల్లలు జీవించే హక్కు మగపిల్లలు జీవించే హక్కులాగా గౌరవింపబడలేదన్నారు. అమ్మాయి పుడుతుందని తెలిసినప్పుడు బ్రూన హత్యలకు పాల్పడుతున్నారన్నారు. అమ్మయిలకి సురక్షితంగా ఉండే వాతావరణం ఉండి, చక్కని చదువు ఉండి, ఆరోగ్యకరమైన జీవితం గడపగలిగే అవకాశం ఉంటే వారు తల్లులుగా, వ్యాపార వేత్తలుగా, గృహిణీలుగా, రాజకీయ నేతలుగా ఎదిగి దిశానిర్దేశం చేయగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలిక దినోత్సవం జరుపుతారని, మనదేశంలో జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవం జరుపుతున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఇచ్చిన, ప్రాధాన్యత బాలికల దినోత్సవానికి కూడా ఇవ్వాలని, అడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వాలు అన్ని వసతులు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మణ్, కార్యదర్శి బండి సుధాకర్ పాల్గొన్నారు.

# గంజాయి సరఫరాదారుల అరెస్ట్

**-980గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం -ఇద్దరు నిందితులు రిమాండ్‌కు తరలింపు -వివరాలు వెల్లడించిన ఎస్సై సుధాకర్ దాసరి**

**మహాముత్తారం, జనవరి 17, ప్రభాతవార్త**

మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు మహాముత్తారం మండలంకు గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని తెచ్చి సరఫరా చేస్తుండగా మాటు వేసి మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై సుధాకర్ దాసరి పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు బుధవారం మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లిలో గల శ్రీ శ్రీనివాస మెడికల్ దుకాణం ముందు స్వాధీనపర్చుకున్న గంజాయితో నిందితుల వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా పెంటిపాకకు చెందిన దుర్గం మిలింద్, దుర్గం సతీష్ నగేష్ అనే వ్యక్తులు మహారాష్ట్ర నుండి గంజాయిని తెచ్చి మహాముత్తారం మండలంలోని గ్రామాలలో



గంజాయి తాగే వారికి సరఫరా చేయడానికి రాగా ఎస్సై సుధాకర్ దాసరి ఆధ్వర్యంలో పోలీసు బృందం నిందితులను పట్టుకొని పంచుల సమక్షంలో విచారించి వారి వద్ద నుండి 980గ్రాముల గంజాయిని, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనపర్చుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సుధాకర్ దాసరి తెలిపారు.

# అధైర్యపడకండి అండగా ఉంటాం..

**-యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల సంపత్**

**మల్హర్‌రావు, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ఇటీవల ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న కొడపర్తి రమేష్ యాదవ్ కుటుంబాన్ని అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల సంపత్ యాదవ్ బుధవారం పరామర్శించి,



అండగా ఉంటామని రూ.5,000/-ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధూర్య పడవద్దని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా యూత్ ఉపాధ్యక్షులు నలిగేటి సతీష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బోయిని రాజయ్య యాదవ్, యాదండ్ల రామయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు పోచంపల్లి కత్తరసాల యాదవ్, కుల పెద్దమనిషి, రేగులగూడెం గ్రామశాఖ అధ్యక్షులు మొగిలి రాజ్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న శ్రీనుబాబు

**-చిన్నారిని ఆశీర్వదించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**



**మహాముత్తారం, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు కొవ్వూరి స్రవంతి-తిరుపతిల కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని చిన్నారని ఆశీర్వదింపజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, పిసీసీ మెంబర్ బెలకలంకొండ కిష్టయ్య, ఎంపిపి రత్నం సుబద్ర-సడవలి, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, వైస్ ఎంపిపి గంట ఉమా-దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాలోత్ వంశీ, సర్పంచ్‌లు లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జాడీ రాజయ్య, వేల్పుల సరిత-తిరుపతి, కో-ఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడీ కీర్తిబాయి, మాజీ సర్పంచ్ ఒలపు శంకర్, ముక్కెర రాంనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గద్దం రాజబాపు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, నాయకులు బౌతు రాజేందర్, అట్టెం రమేష్, నవరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పదకొండైనా తెర్చుకోని అంగన్‌వాడీ సెంటర్

**-విధులకు అంగన్‌వాడీ టీచర్, ఆయా డుమ్మా**
**-ఆకస్మీక తనిఖీ చేసిన మహదేవపూర్ సిడిపిఓ రాధిక**



**కాటారం, జనవరి 17, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల పోతుల్వాయి అంగన్‌వాడీ సెంటర్ పదకొండు అయినా కానీ తెర్చుకోలేదు. దీంతో మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక ఆకస్మీకంగా తనిఖీ చేస్తుండగా అంగన్‌వాడీ సెంటర్‌కు తాళం వేసి ఉంది. దీంతో సంబంధిత టీచర్‌ను సిడిపిఓ పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి సెలవు పెట్టకుండా అంగన్‌వాడీ సెంటర్‌ను ఎందుకుత తాళంవేసి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవిషయమై సంబంధిత అంగన్‌వాడీ టీచర్, ఆయాలను సిడిపిఓ ఏమేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి..! వారివెంట ఎమామర్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఉన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య

**-యావత్ తెలంగాణ ప్రజల మీద దాడిగా పరిగణించిన మాజీ ప్రభుత్వ చీఫ్**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం నుండి ఏకశీల పార్కులోని ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లి, ఏకశీల పార్కులో గల జయశంకర్ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లి, ఏకశీల పార్కులో గల జయశంకర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రొఫేసర్ జయశంకర్ తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారులను ఏకం చేసి తెలంగాణ సాధనలో స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా మేధావులను, విద్యార్థులను, విద్యావంతులను, అందర్నీ కూడా ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని పదుల నుంచి పది లక్షల మంది వరకు గల సభలను సమావేశాలను, నిర్వహించి అందర్నీ చైతన్యపరిచి, తెలంగాణ జాతిపితగా ఉన్నటువంటి ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహాన్ని కొంత మంది దుండగులు హైదరాబాద్‌లోని అల్విన్ కాలనీలో ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. తెలంగాణ వ్యతిరేకులు ధ్వంసం చేస్తుంటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. స్వయంగా పోలీస్ అధికారులు అక్కడ ఉన్నా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, విగ్రహం ధ్వంసం చేస్తుంటే కనీసం వారిని ఆపలేకపోయారన్నారు. ఈ విధంగా చేసినటువంటి దుశ్చర్యను పరిగణలోకి తీసుకొని పెద్ద ఎత్తున తెలంగాణ వాదులు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ శ్రేణులు నిరసన



తెలుపుతున్నామన్నారు. హనుమకొండ ఏకశీల పార్కులోని ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహం దగ్గర జేబులకు నల్ల బ్యాడ్జీలు ధరించి నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. వెంటనే దోషులను శిక్షించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్లు సుందర్‌రాజ్‌యాదవ్, మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సందేశాత్మక చిత్రాలు సమాజానికి దోహదం చేస్తాయి

**ప్రభాతవార్త- సుబేదారి:**
అమ్మ ఆక్రోశం షార్ట్ ఫిలింను ప్రారంభించిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ పెడదారి పడుతున్న యువతకు కనువిప్పు కల్గించే విధంగా రూపొందించిన అమ్మ ఆక్రోశం షార్ట్ ఫిలిం షూటింగ్ మొదటి బుధవారం హన్మకొండ నగరంలో ప్రారంభమైంది. హన్మకొండలోని ఆదర్శలా కాలేజ్ కోర్టు సీన్ చిత్రీకరించారు. అంతకు ముందు తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ కెమెరా స్విచ్ ఆన్ చేసి లాంఛనగా ప్రారంభించారు. అనంతరం అయానిట్ కళాకారులు ఆయా పాత్రలలో లీనమై నటించారు. ఈ షార్ట్ ఫిలింకు తెలంగాణ ఆన్‌లైన్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ (తొమ్మాజా) రాష్ట్ర అధ్యక్షులు అయిలు రమేష్, డైరెక్షన్ చేయగా జడ్జి పాత్రలో ఐజేయూ



కార్యవర్గ సభ్యులు దాసరి కృష్ణారెడ్డి, టైపిస్టు పాత్రలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ పార్మర్ మెంబర్, డింబాయ్ టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత నటించారు. కెమెరా మెన్‌గా కిషోర్ వ్యవహరించారు. పాత్రలు పాత్రదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆద్యాతంతం సాగిన షూటింగ్‌లో ఆసక్తికర సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్‌ముదిరాజ్ మాట్లాడుతూ సందేశాత్మక చిత్రాలు సమాజానికి దోహదపడతాయని అన్నారు. ఎదిగిన కొడుకులు, కూతుర్లు ప్రేమ పేరుతో వంచనకు గురై వివాహాలు చేసుకొని తల్లిదండ్రులకు కడుపుకోత విధిస్తున్నా తరుణంలో ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఒక తల్లి కోర్టు మెట్లు ఎక్కడంతో ఈ అంశంలో కోర్టు ఇచ్చిన తీర్పు సభ్యసమాజానికి కనువిప్పు కలిగించే విధంగా ఉందని బండా ప్రకాష్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. పిల్లలు తల్లితండ్రుల ఆశలను ఆడియాశలు చేయకుండా చక్కగా ఉన్నత చదువులను అభ్యశించి ప్రయోజకులుగా ఎదిన తర్వాత వివాహాల వైపు ఆలోచించాలని బండా ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. చట్టాలను ఆసరా చేసుకొని మేజర్లమైనయని యువత తప్పుడు నిర్ణయాలు తీసుకోరాదని, భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని యువత ముందుకు సాగాలని బండా ప్రకాష్ ముదిరాజ్ సూచించారు.


## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారానికి ఎంపికైన పెండ్యాల లక్ష్మిప్రియ



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ధైర్యసాహసాలు, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్,టెక్నాలజీ, పర్యావరణం, కళలు, సంస్కృతి తదితర అంశాలలో ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు 2024 సంవత్సరానికి గాను ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కారాలను ప్రతి ఏటా భారత ప్రభుత్వం ప్రధానం చేస్తుందని, కాగా కూచిపూడి నృత్యంలో తన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో నిరూపించుకున్న నగరానికి చెందిన పెండ్యాల లక్ష్మిప్రియ దరఖాస్తును పరిశీలించిన బృందం తనను ఎంపికచేసినట్లు సమాచారం. తన వ్యక్తి గత మెయిల్‌కు సమాచారం అందించారు. 22 జనవరి 2024 రోజున న్యూఢిల్లీలో జరిగే పురస్కారాల సభలో భారత రాష్ట్ర పతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందజేయనున్నట్లు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ వారు తెలియజేశారు. కాగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ ఈ సందర్భంగా పురస్కార గ్రహీతను అభినందించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**నడికూడ, జనవరి 17, ప్రభాతవార్త**
నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ఇటీవల మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. మండలంలోని ధర్మారం గ్రామంలో నక్కలక్ష్మి నడికూడ గ్రామంలో గోళ్లపల్లి రాజమ్మ, రాయపర్తి మండలంలోని నారగాని శంకరయ్య, నార్లాపూర్ గ్రామంలో బోగి రాజమ్మ, ఒరుగంటి భాగ్యలక్ష్మి కుటుంబాలను పరామర్శించారు. కాగా రాయపర్తి గ్రామంలో గుండె సంబంధిత వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న బండి శంకరయ్యను పరామర్శించి మెరుగైన వైద్యం అందేలా తాను సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహాల్‌రావు, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటుకూరి దేవేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మ చంద్రమౌళి, మాజీ జడ్పిటిసి పాడి కల్పనదేవి, ప్రతాప్‌రెడ్డి, రాయపర్తి ఎంపిటిసి పర్నెం శ్రీలత మల్లారెడ్డి, చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## గీత కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్

**ప్రభాతవార్త- సుబేదారి:**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన గునిగంటి తిరుపతిగౌడ్ వృత్తిలో భాగంగా తాటి చెట్టుపై నుంచి పడి మృతిచెందారు. ఈ రోజు వారి



స్వగృహం నందు మృతుని చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, అనంతరం మృతుని కుటుంబ సభ్యులను, పిల్లలను ఓదర్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఎక్స్‌గ్రేషియా గీతా కార్మికుడి కుటుంబానికి ఇప్పిస్తామని అన్నారు. ఈ కారణక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్‌గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్‌గౌడ్, గ్రామ సర్పంచ్ పుట్ట ప్రతాప్‌గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు గునిగంటి రమేష్‌గౌడ్, హనుమకొండ జిల్లా ఔడ సంఘం ఉపాధ్యక్షులు మండ రవిగౌడ్, గోడిశాల వినయ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ గౌడ సంఘం కమలాపురం మండల అధ్యక్షులు అర్వేపల్లి, సమ్రాజ్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మేదరి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పరకాల, జనవరి 17, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం హన్మకొండలోని ఆయన నివాసంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మేదర్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరగా మేదరుల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫేసర్ వెంకటనారాయణ, ఏపిసిసి కోఆర్డినేటర్ ఉల్లెంగుల యాదగిరి, మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వలపిరెడ్డి, సుధీర్‌కుమార్, ప్రచార కార్యదర్శి ముస్నా విజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కోరుట్ల రమేష్, చిలువేరు సురేందర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపగిరి వెంకటరమణమూర్తి, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు మన్సకుమార్, హన్మకొండ పట్టణ కోశాధికారి రమేష్, నాయకులు తుమ్మల యాకయ్య, కోమల్‌రెడ్డి, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న చల్లా జ్యోతి

**పరకాల, జనవరి 17, ప్రభాతవార్త**



దామెర మండలం ఊరుగొండ గ్రామంలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామిని బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు లక్ష్మినరసింహ స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డ నాయకుడికి పరామర్శ

**శుభకార్యానికి హాజరైన రాష్ట్ర యువజన కాంగ్రేస్ కార్యదర్శి రవిందర్ కుటుంబాన్ని పరామర్శించిన ధనసరి సూర్య**



**మంగపేట జనవరి17, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన మంత్రి సీతక్క కుమారుడు, రాష్ట్ర కాంగ్రేస్ యువజన కార్యదర్శి ధనసరి సూర్య బుధవారం హాజరయ్యారు. మంగపేట మండలం కొత్త మల్లూరుకు చెందిన బట్ట సూర్యనారాయణ రోడ్డు ప్రమాధంలో గాయపడగా అతన్ని మంత్రి కుమారుడు, రాష్ట్ర యువజన కాంగ్రేస్ కార్యదర్శి ధనసరి సూర్య ఆతని ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు ఆయన కుటుంబానికి అండగా ఉంటామని సూర్య హామీ ఇచ్చారు.

అనంతరం మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు బాసకారి హరిక్రిష్ణ కుమార్తెలు సుదర్శిని-ప్రియదర్శినిల పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై వారిని ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన యువజన కాంగ్రేస్ నాయకులు కోడెం రవిందర్ తాతగారు కోడెం గౌరయ్య ఇటీవలె మృతి చెందారు. బుధవారం ఆయన దశధిన కర్మ కావడంతో ఆకార్యక్రమానికి సూర్య హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఇస్సార్‌ఖాన్, అధికార ప్రతినిధి మారం సుమన్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మురుకుంట్ల నరేందర్, చంద ప్రసాద్ కట్టం సాయి తదితరులు పాల్గోన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను గడువులో పూర్తి చేయాలి

**డిఆర్డిఓ మట్టపల్లి సంపత్‌రావు**



**హన్మకొండ,ప్రభాతవార్త**

పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయకుండా విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని డిఆర్డిఏ జిల్లా అభివృద్ధి అధికారి మట్టపల్లి సంపత్‌రావు అన్నారు. బుధవారం డిఆర్డిఏ కార్యాలయంలో సెర్ప్ అన్ని విభాగాలపై ఏపిఎంలు,సీసీలకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశానికి జిల్లాప్రాజెక్ట్ డైరెక్టర్ మట్లపల్లి సంపత్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మహిళా ఆర్ధిక సామాజిక అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలన్ని గ్రామైక్య సంఘాల సమన్వయ సహకారంతో అర్హత గల పేదలకు చేరవేయుటకు సీసీలు,ఏపిఎంలు కృషి చేయాలని సూచించారు.క్షేత్రస్థాయిల పని చేసే వివోఏలు,సీసీలు విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ గొట్టె శ్రీనివాస్, డిపిఎంలు, మునగాల దయాకర్, భవాని, అనిత,ఏపిఎంలు వీర్లవేణు, సురేష్, శ్రీనివాస్,సుధాకర్,అశోక్,సీసీలు గుండేటి కుమారస్వామి, గోలి కొమురయ్య,చంద శ్రీలత, సంపత్,రాజయ్య,కృష్ణమూర్తి,రమేష్,స్వామి,అని్న మండలాల ఏపిఎంలు,సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ నూతన చట్టాన్ని తొలగించాలి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా తీసుకువచ్చిన చట్టం హిట్ అండ్ రన్ చట్టాన్ని పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం హుజురాబాద్ పట్టణంలో లారీ డ్రైవర్ అండ్ క్లీనర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్-కరీంనగర్ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అసోసియేషన్ కార్యాలయం వద్ద ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనగా సమ్మె నిర్వహించారు.

ముందుగా ధర్నాలో పాల్గొన్న కార్మికులకు పూలమాలలు వేసి సమ్మెను ప్రారంభించారు. రోడ్డుపై అరగంటకు పైగా ధర్నా నిర్వహించిన లారీ డ్రైవర్లు, క్లీనర్లు డ్రైవర్లకు గులాబి పువ్వులు ఇచ్చి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్బంగా లారీ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసులో డ్రైవర్‌కు 10ఏళ్ల జైలు శిక్ష, 7లక్షల రూపాయల భారీ జరిమానా విధించాలని కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావడం డ్రైవర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు.

ఒకవేళ జైలు శిక్ష పడితే 10ఏళ్ల పాటు లారీ డ్రైవర్ల కుటుంబాలకు దూరంగా ఉండవల్సి వస్తుందని, తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని, వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఏ స్థాయిలో 7లక్షల జరిమానా చెల్లించడం సాధ్యం కాదని, ఏ నిబంధనల వల్ల కొత్తవారు ఈ డ్రైవర్ వృత్తిని చేపట్టేందుకు ముందుకు రారని, లారీ అసోసియేషన్ నాయకులు వాపోయారు. అందుకే శిక్షతో జరిమానా తగ్గించాలని లారీ అసోసియేషన్ డిమాండ్ చేసింది. లేదంటే పూర్తిగా చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ ఆందోళనలో అసోసియేషన్ అధ్యక్షుడు యండి సలీం, కార్యదర్శి యండి మజీద్, ఉపాధ్యక్షులు యండి జానీ, నాయకులు జగన్నాదం, యండి సజ్జు, రమేష్, తిరుపతి,

హైమద్, రషీద్, రాంప్రసాద్, శంకరయ్య, హరిశంకర్, మెయిన్, శ్రీను, అరవింద్‌లతో పాటు వందమందికి పైగా డ్రైవర్లు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మంత్రి సురేఖను సన్మానించిన చెన్నోజు



**ములుగు, జనవరి 17, ప్రభాతవార్త :**

అటవీశాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మంత్రి పదవి చేపట్టి మొదటి సారిగా ములుగు గట్టమ్మ వద్దకు వచ్చిన సందర్భంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశం మేరక వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ మంత్రి సురేఖకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని జరిగే సమీక్షా సమావేశానికి మంత్రి సీతక్కతో కలిసి వచ్చిన సురేఖ ప్రేమ్‌నగర్ లోని గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చెన్నోజు సూర్యనారాయణ సురేఖను కలిసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## బాధిత కుటుంబానికి దొమ్మటి పరామర్శ



**పరకాల, జనవరి 17, ప్రభాతవార్త**

బాధిత కుటుంబాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరంగల్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపి దొమ్మటి సాంబయ్య పరామర్శించారు. పరకాల పట్టణానికి చెందిన మడికొండ శాంతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతిచెందడంతో ఆయన కుమారులు ఆనంద్, కమలాకర్, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆమె మరణం బాధాకరమని మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయం చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, రామ్మూర్తి, మంద రామ్‌చందర్, పసుల రమేష్, అల్లం రఘునారాయణ, శనిగరం వీరేశమ్, బొచ్చు భాస్కర్, ఒంటేరు శ్రావణ్, పబ్బ శ్రీనివాస్, గుండెల్లి సాధన్‌కుమార్, ఎండి అలీ, బొచ్చు చిన్నికృష్ణ, గోవిందా సురేష్, మడికొండ రవి, మడికొండ జనార్ధన్, ఒంటేరు సుధాకర్, మడికొండ ప్రమోద్, ఒంటేరు వినయ్, మడికొండ మహేష్ పాల్గొన్నారు.

# అక్షయపాత్ర పొత్కపల్లి ఇసుక క్వారీ



- ప్రభుత్వ మారినా ఆగని అక్రమ

ఇసుక దందా

**ఓదెల,ప్రభాతవార్త :** గత రెండు సంవత్సరాలుగా మానేరు నది అక్రమార్కులకు వరంగా మారింది. దోచుకు న్నోళ్లకు దోచుకున్నంతగా ఇసుకాసురుల పంట పండింది. ప్రభుత్వం మారినా ఇసుక మాఫియా అక్రమాలు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని మడక,గ్రామ సమీపంలో గల పొత్కపల్లి 2 ఇసుక క్వారీని నేడు విలేకరుల బృందం సందర్శించగా విస్తుగొలిపే వాస్తవాలు బహిర్గతమయ్యాయి. ఇటీవల కరీంనగర్ జిల్లా కలెక్టర్ తమ జిల్లా పరిధిలోని 8 ఇసుక క్వారీలను రద్దు చేయగా పెద్దపల్లి జిల్లాలో మాత్రం ఇంకా నడుస్తుండడం వెనుక గల మతలబు ఏమిటాని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో రైతుల జీవనోపాదులను దెబ్బతీస్తూ మానేరు నదిలో డీసిల్టేషన్ పేరుతో అక్రమంగా ఏర్పాటు చేసిన ఇసుక క్వారీలు ఇంకా కొనసాగుతున్నాయి.పొత్కపల్లి 2 స్టాక్ యార్డ్‌లో ఎప్పుడు చూసినా ఇసుక అంత ఎత్తున గుట్టలుగా పేరుకొని ఉంటుంది. ఒకవైపు ప్రతిరోజు వందలాది లారీలలో ఇసుక రవాణా జరుగుతున్నా అక్షయపాత్రలాగా అంతే మొత్తంలో ఇసుక నిల్వలు పేరుకొని పోవడం వెనుక కారణాలను విశ్లేషిస్తే ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడైనాయి. డీసిల్టేషన్ ఇసుక క్వారీలపై జాతీయ హరిత ట్రిబ్యునల్ లో పిటిషన్లు దాఖలు అయినాయి. ఎన్జీటి మధ్యంతర ఉత్తర్వుల ద్వారా ఇసుక త్రవ్వకాలను,రవాణాను నిషేధించనప్పటికీ గత ప్రభుత్వం వాటిని బేఖాతరు చేస్తూ ఇసుక మాఫియాకు అండగా నిలవడంతో యదేచ్ఛగా ఇసుకాసురులు తమ అక్రమాలను కొనసాగిస్తున్నారు. మానేరు నది గర్భంలో ఇసుక త్రవ్వకాలను నిలిపివేశామని,కేవలం స్టాక్ యార్డులలో నిలువ చేసిన ఇసుకను మాత్రమే ప్రజా అవసరాల దృష్ట్యా రవాణా చేస్తున్నామని ఎన్జీటీలో నమ్మబలికిన టిఎస్ఎండిసీ అధికార యాంత్రాంగం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై త్రవ్వకాలు, రవాణాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నాయి. రాత్రి వేళలో రహస్యంగా ఇసుకను తోడి స్టాక్ యార్డులు నింపుతూ ఎప్పుడు నిల్వలు తగ్గకుండా కాంట్రాక్టర్ జాగ్రత్త పడుతున్నారు. లెక్కల లోకి రాని అక్రమ ఇసుక రవాణాను కొనసాగిస్తూ కోట్లు దండుకుంటున్నారు. విలేకరులు సందర్శించిన సమయంలో క్వారీ వద్ద వందలాది లారీలు ఇసుక లోడింగ్ కోసం క్యూలో ఉన్నాయి. పొత్కపల్లి కనగర్తి,గుండ్లపల్లి క్వారీల వద్ద గల వేచి ఉండే లారీల సంఖ్యను లెక్కిస్తే కిలోమీటర్ల మేరకు నిలిచిపోయి ఉన్నాయి. జీరో దందాతో నడిచే ఇసుక లారీలు మాత్రం డైరెక్ట్‌గా క్వారీల్లోకి వెళ్లి ఇసుకను లోడ్ చేసుకొని వెళ్లిపోతున్నాయి. 35 టన్నుల పరిమాణం గల ఇసుకను మాత్రమే నింపుకోవడానికి ఒక లారీకి అనుమతి ఉండగా అంతకంటే మరెన్నో రెట్లు అధికంగా ఇసుకను లారీలలో నింపుకొని క్వారీ యజమానులకు అమ్యామ్యాలు సమర్పించుకొని ఓవర్ లోడింగ్ లతో లారీలు వెళుతున్నాయి. ఒక బకెట్ అనగా సుమారు మూడు టన్నుల ఇసుకను లారీలో అదనంగా నింపుతే 2000 రూపాయల చొప్పున క్వారీ యజమానులు చార్జీ చేస్తున్నారు. ప్రతి క్వారీలో తూకం యంత్రాలు,సీసీ కెమెరాలు విధిగా ఉండాలి,కానీ ఇవేమీ లేకుండానే ఇసుక యార్డులు నడుస్తున్నాయి. లోడింగ్,రవాణా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు మాత్రమే జరగాలి.ఇసుక లారీలు ప్రయాణించే గ్రామీణ రోడ్ల మార్గాల వెంబడి దుమ్ము రేగకుండా నిత్యం రోడ్డుపై నీరు చల్లుతూ ఉండాలి.కానీ గత కొద్దిరోజులుగా అలాంటి జాడ లేకపోవడంతో రోడ్డు పక్క నివాసం గల ప్రజలు దుమ్ము ధూళితో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఇక్కడ క్వారీలలో సెలవు,నిబంధనలు విధిగా అమలు పరచాల్సిన టిఎస్ఎండిసి అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో మునిగి ఇసుకా సురులకు వత్తాసు పలుకుతున్నారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థులు ఇసుక అక్రమాలపై సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఓదెల మండలం పరిధిలోని క్వారీలలో జరుగుతున్న అక్రమాలపై ఎవరు నోరు విప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు. డీసిల్టేసన్ పేరిట మానేరులో కొనసాగుతున్న ఇసుక క్వారీలు పర్యావరణ చట్టాలకు విరుద్ధమని ఎన్జీటీలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసిన పిటిషన్ దారుడు చిటికేసి సతీష్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కొనసాగుతున్న ఇసుక క్వారీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఇప్పటికే రద్దు చేశారని ఆ దిశగా ఇక్కడ సైతం ఎమ్మెల్యే చొర తీసుకొని క్వారీలను రద్దు చేయించాలని సూచించారు. అంతేకాకుండా ఎన్జీటీలో విచారణలు ముగిసాయని అతి త్వరలో ఇసుక క్వారీలను రద్దు చేస్తూ సంచలన రాబోతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా టిఎస్ఎండిసి అధికారులు మామూళ్ల మత్తును వీడి నిబంధనలకు విరుద్ధంగా క్వారీలలో కొనసాగుతున్న వివిధ అక్రమాలపై స్పందిస్తూ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు.

## పార్టీ పేరుతో ఓట్లు అడిగే దమ్ము బండి సంజయ్‌కి లేదు

మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్కెర సతీష్



**మానకొండూర్, ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ పేరుతో ఓట్లు అడుగే దమ్ము ధైర్యం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కి లేదని మానకొండూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్కెర సతీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఒక్కరిని కూడా గెలిపించలేని అసమర్థుడు బండి సంజయ్ అన్నారు. బండి సంజయ్ హిందూ మతం నీ ఒక్కడి సొత్తు కాదని, మేమంతా హిందువులమే అని అన్నారు. బీజేపీ వ్యతిరేకంగా మాట్లాడితే హిందూ ద్రోహులమా అని ప్రశ్నించారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఐదేళ్లపాటు కొనసాగుతూ అభివృద్ధి కోసం ఎన్నికోట్ల నిధులు తీసుకొవచ్చారో ప్రజలకు చెప్పాలన్నారు. శ్రీరామ భక్తుడైన బండి సంజయ్ భద్రాచలం శ్రీసీతారాముల దేవాలయం, కొండగట్టు ఆంజనేయస్వామి, వేములవాడరాజన్న, ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాల అభివృద్ధికి తెలంగాణలోని దేవాలయాల అభివృద్ధికి ఎన్నికోట్ల నిధులు తీసుకువచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయని రాజకీయ లబ్ధికోసం హిందూ దేవుళ్ల ఫోటో అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం సరైనది కాదన్నారు. మీపార్టీ నేతలే బండి సంజయ్‌కి టికెట్ ఇవ్వద్దని ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. బీజేపీ కార్యకర్తలు కాపాడలేని మీరు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత బండి సంజయ్‌కి లేదన్నారు. ఈ సమావేశంలో మండల యూత్ కాంగ్రెస్ నాకయడు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్లను కలిసిన డోర్స్ నూతన కార్యవర్గం



-అభినందనలు తెలిపిన కలెక్టర్

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఎన్ భీమ్యా నాయక్‌లకు డోర్స్ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం సమీకృత జిల్లా కారాలయాల సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ఎంపికను జిల్లా కలెక్టర్‌కు తెలియచేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారుల అసోసీయేషన్ (డీఓఎఆర్ఎస్) నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక ఇటీవలే జరిగింది. డోర్స్ ఫౌండర్ ఛైర్మన్‌గా అదనపు కలెక్టర్ ఎన్ భీమ్యానాయక్ ఉండగా, డోర్స్ అధ్యక్షుడుగా జిల్లా రవాణా అధికారి వై కొండల్‌రావు, జనరల్ సెక్రటరీగా ఎ వినోద్‌కుమార్, కోశాధికారిగా పిబి శ్రీనివాసచారి, ప్రచార కార్యదర్శిగా మామిండ్ల దశరథం ఎంపికయ్యారు.

## డోర్స్ అధ్యక్షులుగా జిల్లా రవాణా అధికారి కొండల్‌రావు



**సిరిసిల్ల, బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త:** డోర్స్ అధ్యక్షులుగా జిల్లా రవాణా అధికారి వై కొండల్‌రావు ఎంపికయ్యారు. కోశాధికారిగా పిబి శ్రీనివాసచారి, జాయింట్ సెక్రటరీ బి. గంగయ్య, ప్రచార కార్యదర్శులు మామిండ్ల దశరథం, భాస్కర్, కార్యవర్గ సభ్యులు లక్ష్మిరాజం డీఆర్‌డీఓ నక్క శ్రీనివాస్, అదనపు డీఆర్‌డీఓ మదన్‌లు కలెక్టర్‌ను కలిశారు. డోర్స్ నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయం పెంపొందిస్తూ ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

## ఘనంగా భారత్ వికాస్ సంకల్ప్ యాత్ర

**జమ్మికుంట, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు భారత్ వికాస సంకల్ప్ యాత్ర జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, స్టేట్ బ్యాంక్ మేనేజర్ సోమ శేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, మెప్మా టింఎసి మల్లీశ్వరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలని వారు పేర్కొన్నారు. పిఎమ్ఎస్‌వి అనిధి కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 2014 మంది లోన్ తీసుకున్నారని, వారందరూ ఇన్సూరెన్స్ స్కీం ఉపయోగించుకున్నారని అన్నారు. భేటి బచావో.. భేటి పడావో వంటి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని దానిని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని అన్నారు. అనంతరం భారత్ వికాస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శిరీష, వైద్యులు అనిత, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, నోడల్ ఆఫీసర్ రవీందర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, మహేష్, వార్డు ఆఫీసర్లతో పాటు సీఎల్ ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులు, వివిధ రంగాల కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి..**

**-మిషన్ భగీరథ, ఎండోమెంట్, డిఆర్డీఓ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా..**

*గణపురం, జనవరి 17, ప్రభాతవార్త*

గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. బుధవారం మండలం లోని గాంధీనగర్ గ్రామ శివారులోని మిషన్ భగీరథ కార్యాలయంలో మిషన్ భగీరథ, ఎండో మెంట్, డిఆర్డీఓ అధికారులతో సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. అనంతరం మిషన్ భగీరథ ప్లాంటును అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీ లించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రానున్న వేసవి కాలం, సమ్మక్క-సారక్క జాతర ఉన్నం దున మంచినీటి పైప్‌లైన్ లీకేజీ సమస్య లేకుండా చూడాలని, సమస్య ఉన్న చోటా అధికారులు వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీటిని ఇచ్చేవిధంగా చేయాలని ఆదే శించారు. మిషన్ భగీరథ పంప్‌హౌజ్‌లో పని చేస్తున్న కార్మికులను 8గంటలు పనిచేసే విధంగా కాకుండా 12గంటలు పని చేపిస్తూ



వారిని ఇబ్బంది పెడుతున్నారని, అలాంటిది మళ్లీ జరుగకుండా చూడాలని అన్నారు. ఉండవలసిన కార్మికుల కంటే తక్కువ మంది కార్మికులతో కాంట్రాక్ట్ లబ్దిపొందే విధంగా చేస్తున్నారని అలాం టిది మళ్లీ జరుగకుండా చూడాలని అన్నారు. ఉండవలసిని కార్మికుల కంటే తక్కువ మంది కార్మికులతో కాంట్రాక్టర్ లబ్దిపొందే విధంగా చేస్తు న్నారని, అలాంటిది ఉండకుండా వచ్చే 1వ తేదీ నుండి మిగతా వారిని పనిలో ఉంచే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మాణిక్యాల రావు, డిఈలు పరమేశ్వరి, మధు, ఈఈ నిర్మల, ఏఈలు రంజిత్, ప్రశాంత్, గాంధీనగర్ సర్పంచ్ మాదం మమత-సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి

**-ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*మరిపెడ,జనవరి17,ప్రభాతవార్త*

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామ చంద్రు నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలకేంద్రంలో ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు అధ్యక్షతన జరిగిన సమండల సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లా డుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజ లకు అందేవిధంగా చూసే బాధ్యత గ్రామ కార్య దర్శులపై ఉందన్నారు. విధుల పట్ల అల సత్వం తగదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు క్షేత్రస్థాయిలో పార్టీలక తీతంగా అందజే యాల న్నారు. ప్రభుత్వ ధవా ఖానాలో ప్రసవాల సంఖ్య పెంచా లన్నారు. అధికారులు అందు బాటులో ఉండి ప్రజలకు సేవ చేయా లన్నారు. అందు బాటులో లేని అధికారులపై శాఖపైరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ తప్పకుండా హాజరు కావా లన్నారు. ప్రజలు సమస్యలపై ఫొన్ చేసినప్పుడు అధికారులకు తప్పకుండా స్పందిం చాలని అప్పుడే వారికి అధికారులపై, సంక్షేమ పథకాలపై నమ్మకం కలుగుతుందన్నారు.



ఉద్యానవనశాఖ చేపడుతున్న సబ్సిడిలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అప్పుడే రైతులకు క్షేత్రస్థాయిలో లబ్ధిచేకూ రుతుంద న్నారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, ఎంపిడివో కేలోతు ధన్‌సింగ్, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కే.మహేందర్‌రెడ్డి, మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా అయ్యప్ప మహాపడిపూజ

**మాజీ కార్పొరేటర్ గురుస్వామి యెలుగం శ్రీనివాస్**

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

గ్రేటర్ వరంగల్ మహానగరం కొత్తవాడ 23వ డివిజన్‌లోని ప్రసన్నాంజనేస్వామి దేవాలయంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఉత్తరాయణంలో శబరిమలైలో అయ్యప్ప మకర జ్యోతి దర్శనం ఇచ్చే శుభ సమయానికి శ్రీ ప్రస న్నాంజనేయ స్వామి ఆల యంలో సాయంత్రం 6.30లకు అయ్యప్ప జ్యోతిని వెలిగించి మహాపడి పూజ నిర్వహించారు. మాజీ కార్పొరేటర్, గురుస్వామి యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైభవంగా పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో హరి హర పుత్ర అయ్యప్ప పడి దీపా లంకరణ, పూలాభిషేకం, అర్చనలు, శరణుఘోష, భజనలతో పుర వీధులు మారుమోగాయి. అనంతరం భక్తులకు ప్రత్యేక





నైవేద్యం అరవణ్ణం, అల్పాహారం వితరణ చేశారు. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం మకర జ్యోతి దర్శనంతో మహా పడిపూజ జరుపుకోవడం అనవాయితీ అయింది. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ భక్త బృందం సేవకుల నేతృత్వంలో నిర్వహించారు. ఈ పూజలో కంభంపాటి కుమారస్వామి, ఎల్పుల అంజన్న, మాధవి, బండి సంజీవ్, యెలుగం వెంకటమల్లు, వీరస్వామి, పి.సాంబయ్య, ఎ.సంపత్, కె.సంపత్, చిన్న శ్రీనివాస్, అయ్యప్ప భక్త మండలి, సాయిబాబా భజన మండలితో పాటు ఆలయ పూజారులు, కిరణ్ శర్మ, మోతుకూరి సారంగపాణి శర్మ, గజ్జెల రాజ్‌కుమార్ శాస్త్రి సంయుక్తంగా నిర్వహించిన పడి పూజల్లో పెద్ద ఎత్తున కన్నెస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## 108ఈయంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్‌లో ఉద్యోగ నియామకాలు

*నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త*

108 ఈయంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ నందు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్(ఈఎంటీ) ఉద్యోగాల కొరకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని కావున ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లను, ఒక జిరాక్స్ సెట్‌ను వెంట తీసుకొని ప్రత్య క్షముగా ఇంట ర్వ్యూ హాజరు కాగలరని. విద్యా ర్హతలు బీ.యస్సీ.లైఫ్‌సైన్స్, బీయ స్సీ నర్సింగ్, జీ.యస్.యం, ఏ.యస్. యం, బీయస్సీ, యంఎల్‌టి వయసు 30 సంవ త్సరాల లోపు సెలక్ట్ అయిన అభ్య ర్థులు తప్పని సరిగా మొదటి మూడు నెలలు హైదరాబాద్‌లో పనిచే యవల్సి



ఉంటుందని ఉమ్మడి వరంగల్ జిల్లా 108 సెవల ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ తెలిపారు. ఇంటర్వ్యూ ప్రదేశం హన్మకొండ కలెక్టర్ ఆఫీస్, రూం.నెం.జీ32. ఇంటర్వ్యూ తేది శుక్ర వారం సమయం ఉదయం 9.30 నుండి 2.30 అదనపు సమాచారం కోసం 9121108726 ను సంప్రదించాలన్నారు.

# కేంద్రమంత్రికి ఫెన్సిల్ ఆర్ట్ ఫోటో అందించిన ఆదర్శ విద్యార్థి

**-అభినందించిన కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్**

**-హర్యానాలో ఐఐఎస్ఎఫ్-2023లో పాల్గొన్న ఆదర్శ విద్యార్థి**

*కాటారం, జనవరి 17, ప్రభాతవార్త*



హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్(ఐఐఎస్ఎఫ్)-2023 ప్రారంభోత్సవంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్‌కు బుధవారం కాటారం ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అద్నాన్ పెన్సిల్‌తో మంత్రి చిత్రాన్ని గీసి ఆయనకు అందజేశారు. దీంతో మంత్రముగ్ధులైన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ విద్యార్థి అద్నాన్‌ను, గౌడ్ టీచర్ మడక మధులను ప్రత్యేకంగా అభినందించారు. సైన్స్ టెక్నాలజీ రంగంతో పాటు చిత్రలేఖనంలో రాణించాలని విద్యార్థిని ఆశీర్వదించారు. జనవరి 17నుండి 21వరకు హర్యానాలో జరుగుతున్న ఐఐఎస్ఎఫ్-2023లో ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అద్నాన్, గైడ్ టీచర్ మధు, జిల్లాకు చెందిన మరో నలుగురు విద్యార్థులతో కలిసి పాల్గొంటున్నారు. జిల్లాకు చెందిన విద్యార్థి అద్నాన్ ప్రతిష్టాత్మకమైన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొనడంతో పాటు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు పొందడం పట్ల డిఈఓ రాంకుమార్, జిల్లా సైన్స్ ఆఫీసర్ బర్ల స్వామి, ఎంఈఓ దేవా నాయక్, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజాదరణ పొందుతున్న పత్రిక వార్త

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, జనవరి 17, ప్రభాతవార్త*

సంచలన కథనాలతో తెలుగు రాష్ట్రాల్లో వార్త దినపత్రిక ఎంతో ప్రజాదారణ పొందుతుందని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుదవారం రాత్రి హన్మకొండలోని ఆయన నివాసంలో వార్తదినపత్రిక 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ంప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు నిరంతరం కృషి చేయాలని అన్నారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వాటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పనిచేసే జర్నలిస్లుకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజానిజాలను నిగ్గు తేల్సాల్సిన అవసరం ఉందన్నారు. వార్త దినపత్రిక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలబడిన పత్రిక వార్త దినపత్రిక అన్నారు. ఈ సందర్భంగా వార్త దినపత్రిక యాజమాన్యానికి, విలేకరులకు రేవూరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బ్యూరో సోమిడి అంజన్‌రావు, ఆర్‌సి ఇంచార్జి నేరేళ్ళ పరుశురామ్, పాత్రికేయులు బొమ్మ అశోక్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.



# అధ్వాన్నంగా వ్యవసాయ-శాఖ పనితీరు

### -పంటల నమోదుపై నిర్లక్ష్యం..రైతులకు శాపం
### -ఇంచార్జ్ వ్యవసాయాధికారులతో కొనసాగింపు

*చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త*

మండలంలో వ్యవసాయశాఖ పనితీరు అధ్వానంగా మారిందని రైతులు ఆరోపణలు కుప్పిస్తున్నారు. గత మూడేండ్లుగా ఇంచార్జ్ వ్యవసాయాధికారితో ఆశాఖ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ అబాసు పాలవుతుందని రైతులు మండిపడుతున్నారు. ప్రతి వ్యవసాయ సీజన్‌లో కిందిస్థాయి అధికారులు పంటలకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకుని పంటల పట్ల రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ఇందుకు భిన్నంగా వ్యవసాయశాఖ అధికారులు నామమాత్రంగా గ్రామాలను సందర్శించినట్లుగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించడం పరిపాటిగా మారిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్తీ మందులను నివారించేందుకు ఫర్టిలైజర్



షాపులను తనిఖీ చేయాల్సిన అధికారులు నామామాత్రపు దాడులు జరిపి కమీషన్‌లు పుచ్చుకుంటు న్నారని విమర్శలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన వ్యవసాయ శాఖ అధికారి అనారోగ్యం భారినపడడంతో టేకుమట్ల వ్యవసాయాధికారికి చిట్యాల వ్యవసాయాధికారి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రెండు మండలాల శాఖ పనితీరు అధ్వాన్నంగా తయారైందని విమర్శలు గుప్పిస్తున్నారు. పంటల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు సక్రమంగా నమోదు చేయకపోవడం వల్ల పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. తమ ఉత్పత్తులను రైతులు విక్రయించ డానికి ఆధార్, బ్యాంకు ఖాతా, విస్తీర్ణం పలు వివరాలను సీసీఐ అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. భూమి ఉన్న రైతులకు సైతం పత్తిపంట వివరాలను అధికారులు సిబ్బంది సక్రమంగా నమోదు చేయకపోవడం వల్ల ఇతర రైతుల భూముల వివరాలను బ్యాంకు ఖాతాలను ఇవ్వాల్సిన దుస్థితి తలెత్తిందని వాపోతున్నారు. బ్యాంకుల్లో జమ అయ్యే డబ్బులు సకాలంలో అందడంలేదని, ఇతర రైతుల అప్పులకోసం అధికారులు అనేక కొర్రీలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి, కొనబోతే కొరవి అనే చందంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, అధ్వాన్నంగా మారిన మండల వ్యవసాయ శాఖ పనితీరును మెరుగుపరుచాలని, రైతుల పంటల వివరాలను సక్రమంగా నమోదు చేసి, రైతులకు తలెత్తే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈవిషయమై మండల వ్యవసాయాశాఖ అధికారిని వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# ఉర్దూ జర్నలిస్టులకు ఆత్మీయ సన్మానం

### ఉర్దూ జర్నలిస్టుల ఎన్నికల్లో ఐజేయు జయకేతనం
### ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకుందాం
### అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరామ్, రామ్‌చందర్, మట్ట దుర్గా ప్రసాద్

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులందరు ఎదుర్కొంటున్న సమస్యలను ఐక్యతతో పరిష్కరించుకుందామని వరంగల్ జిల్ల ఐజెయు అధ్యక్షులు శ్రీరామ్ చందర్, కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్ అన్నారు. ఉర్దూ జర్నలిస్టులకు ఐజెయు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. సంఘం బలోపేతానికి సహాయ సహ కరాలు అందజేస్తున్నారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జ ఇల్లా నూతన కమిటీలో విజేతలుగా ఐజెయు జర్నలిస్టులు విజయం సాధిం చడం అభినంద నీయమన్నారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంలోని అర్బన్ స్పైస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ ఉర్దు వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎండి.సాజిద్, ఉపా ధ్యక్షులుగా అబ్దుల్ అక్రమ్, కోశాధికారిగా ఎండి.అమీర్ గెలు పొందారు. వారిని ఐజెయు పక్షాన ఆత్మీ యంగా సన్మా నించారు. అనంతరం వరంగల్ జిల్లా ఐజెయు అధ్యక్షులు మాట్లాడుతూ నూతనంగా



ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కోశాధికారులు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఈ అభినందన సభలో ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి, మిద్దెల రంగనాథ్, యూనియన్ జిల్లా కోశాధికారి వడిచర్ల శ్రీనివాస్, వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు బాలవారి విజయ్‌రాజ్, ఐజెయు సభ్యులు చిన్నబాబు, జన్ను శ్యామ్, సిద్దోజు నితీష్ పాల్గొన్నారు.

# సంస్కార భారతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### డాక్టర్ బందెల మోహన్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

సంక్రాంతి సందర్భంగా సంస్కార భారతి వరంగల్ శాఖ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 27వ డివిజన్‌లో శ్రీ గోవిందరాజుల ఆలయ ప్రాంగ ణంలో సుమారు 500 మంది మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంస్కార భారతి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సహ కారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సీనియర్ నాయకులు



చింతాకుల సునీల్ కుమార్, స్థానిక నాయకులు చింతాకుల సునీల్ కుమార్, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్, రిటైర్డు ఆర్ఎంఓ డాక్టర్ బందెల మోహన్‌రావు ముగ్గుల పోటీలకు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక అనుగుణ:గా నేటి యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ముగ్గులలో మూడు అంశాలున్నాయన్నారు. పేడతో అలికి ముగ్గులు వేస్తే ఇంట్లోకి ఏ క్రిములు రాకుండా అడ్డకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దాసపల్లి సీతారామ్, వాసవి క్లబ్ కూచన క్రాంతి కుమార్, సంస్కార భారతి జిల్లా కన్వీనర్ వెంకటరెడ్డి, రామాచారి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి బండ్ పనుల్లో వేగం పెంచండి

### బండ్ నిర్వహణపై సూచీర్ ఇండియాపై అసహనం
### కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

భద్రకాళి బండ్‌పై కొనసాగుతున్న పనుల్లో వేగం పెంచాలని కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి బండ్‌పై కొనసాగుతున్న పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు కొనసాగుతున్న తీరును పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బండ్ ప్రారంభంలో కొనసాగుతున్న బ్యూటిఫికేషన్ పనులు, నిర్వహణ పనులు సూచించిన విధంగా సాగడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



కమిషనర్ భద్రకాళి బండ్ నిర్వహణను పరిశీలించి నిర్వహణ ఏజెన్సీ సుచీర్ ఇండియా సంస్థ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని లైటింగ్, శానిటేషన్, పచ్చదనం పెంపు అనుకున్న విధంగా జరగడం లేదన్నారు. ఆ సంస్థపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ అది .కారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుడా సీపిఓ అజిత్ రెడ్డి, హెచ్ఓ వేణుగోపాల్, ఈఈ భీమ్‌రావు, డిఇ రఘు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## మన సంస్కృతిని ప్రపంచ దేశాలకు విస్తరింపజేయాలి

### -లయన్ డాక్టర్ దివి అజిత్

*హసన్ పర్తి ప్రభాతవార్త:*



మన సంస్కృతిని ప్రపంచ దేశాలకు విస్తరింపజేయాలని జిల్లా లీడర్ షిప్ సమన్వయకర్త లయన్ డాక్టర్ దివి అజిత్ అన్నారు. మండల కేంద్రంలోని పాత మార్కెట్ వీధి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి ఆధ్వర్యంలో లయన్ ఎలుకరాజు శ్రీకాంత్ అధ్యక్షతన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ 106 సంవత్సరాలు చరిత్ర గలిగిన సంస్థ అని అన్నారు. గత 17 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. మన పండుగలు, సాంప్రదాయం పిల్లలకు తెలియాలి అంటే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో క్రీడలు నిర్వహించి పేదవారికి నిత్యావసర వస్తువులు అందిస్తామని తెలిపారు. రంగవల్లి ముగ్గుల పోటీలలో పి.హైమవతి మొదటి బహుమతి, ఎన్.రవళి రెండో బహుమతి, టీ.దీపికా మూడవ బహుమతి సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రంగవల్లి పోటీలలో అద్భుతమైన ముగ్గులు వేసిన 40 మందికి జోన్ చైర్మన్ పాపిశెట్టి కిరణ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి కార్యదర్శి ఇనుముల కృపాకర్, తోట సంపత్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

### వరంగల్ ఏసిపి బోనాల కిషన్, ఇన్స్‌పెక్టర్లు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

పత్రికా ప్రపంచంలో ప్రత్యేక స్థానం సొంతం చేసుకుని నిరంతరం ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం శ్రమిస్తూ వార్తల ప్రచురణలో తనదైన శైలిని అనుసరిస్తున్న ఏకైక పత్రిక వార్త తెలుగు పత్రిక వరంగల్ ఎసిపి బోనాల కిషన్ అన్నారు. వార్త దిన పత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కణ కార్యక్రమం ఏసిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసిపి మాట్లాడుతూ అవినీతిని ప్రతిఘటిస్తూ రాజకీయాలకు అతీతంగా సమాజాన్ని ప్రభావితం చేసే అంశాలన్నీ ప్రజలకు ఎప్పటికపుడు వార్తల రూపంలో అందిస్తున్న ఏకైక పత్రిక వార్త అని అన్నారు. ఈ సందర్భంగా ఏసిపి వార్త పత్రిక యాజమాన్యానికి, ఆర్ఎంజె వెంకటరత్నం, చీఫ్ బ్యూరో వెంకటనర్సయ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ పెక్టర్లు ఎన్.వెంకటేశ్వర్లు, ఎల్.పవన్ కుమార్, ఎస్ఐలు ఎస్.విఠల్, నీవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



జనగామ వార్త



## శబరియాత్రకు అయ్యప్ప స్వాములు

*జనగామ, జనవరి17 (ప్రభాతవార్త :*



హరిహర సుతుడైన అయ్యప్ప స్వామికి మండల రోజులు భక్తి శ్రద్దలతో దీక్షవహించి బుధవారం ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు జనగామ స్వాములు బయలుదేరారు. జిల్లా కేంద్రంలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో బ్రహ్మశ్రీ పుచ్చా నరసింహగురుస్వామి, అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కాసోజు రాజేశ్వరచార్యులు ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకుని స్వాములు కేరళా రాష్ట్రంలోని శబరి యాత్రకు బయలుదేరారు. ఈమేరకు ఆలయాల్లో భక్తుల నామ స్మరనలతో కిక్కిరిసాయి. ఇందులో గురుస్వాములు ఒరుగంటి సంతోష్ కుమార్, కస్తూరి వేణుగోపాల్, కొల్లూరి ఆనందం, పోతర్ల శ్రీనివాస్, వట్టుపల్లి రేవంత్, గుగులోత్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో 6లక్షల జరిమానా

### ఆరునెలల సాధారణ జైలు శిక్ష

### జనగామ కోర్టు తీర్పు

*జనగామ ప్రతినిధి,జనవరి17 (ప్రభాతవార్త :*

చెక్ బౌన్స్ కేసులో జనగామ కోర్టు ఆరునెలల జైలు శిక్ష, 6లక్షల జరిమానా విధించినట్లు ఫిర్యాది దారుడు జి ప్రేమ్‌సాగర్ తరపున అడ్వకేట్ శ్రీరామ్ శ్రీనివాస్ తెలిపారు. ఫిర్యాదిదారుడు జి ప్రేమ్‌సాగర్ 23 డిసెంబర్ 2016 సంవత్సరంలో ఎం శ్రావణికి ఆరు లక్షలు అప్పుఇవ్వగా, అప్పు తీసుకున్న శ్రావణి ప్రేమ్‌సాగర్‌కు ఇవ్వాల్సిన నగదుకు ఒక చెక్కును అందించారు. ఈమేరకు ప్రేమ్‌సాగర్ చెక్కును తన బ్యాంక్‌లో వేయగా చెక్కుబౌన్స్ అయింది. దీంతో ప్రేమ్‌సాగర్ శ్రావణికి చెక్కు బౌన్స్ అయిందని చెప్పినప్పటికి ఎటువంటి స్పందన లేదని కోరుతూ జనగామ కోర్టును ఆశ్రయించగా ఫిర్యాది దారుడు తరపున అడ్వకేట్ శ్రీరామ్ శ్రీనివాస్‌తో పాటు ఇరుపక్షాల వాదనలు విన్న జడ్జి సుచరిత బుధవారం నిందితురాలికి ఆరు మాసాల సాధరణ జైలు శిక్షతో పాటు, ఆరు లక్షల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. ఈమేరకు శ్రావణికి చెందిన అడ్వకేట్ హైకోర్టు అప్పీల్‌కు కోరగా కోర్టు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి

### జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాలగాని యాకయ్య గౌడ్

*పాలకుర్తి, జనవరి17 (ప్రభాతవార్త :*

గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాలగాని యాకయ్య గౌడ్‌ను బుధవారం సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షులు తాల్లా సోమనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మూల వెంకటేశ్వర్లు విస్నూర్ గ్రామానికి చెందిన బాలగాని యాకయ్య గౌడ్‌ను గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం నాయకులు తెలిపారు. ఇందులో గిరగాని సమ్మయ్య, పొడిశెట్టి వెంకన్న, నారాయణా, కుమారస్వామి, యాదగిరి, తదితరులు ఉన్నారు.



## రైతు భరోసాను వెంటనే అందించాలి

*రఘునాథపల్లి, జనవరి17 (ప్రభాతవార్త :*



రైతు భరోసాను ప్రభుత్వం వెంటనే అందించాలని సీపీఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆది సాయన్న కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం రైతుల కష్టాల పాలు చేయకుండా రైతు భరోసా ద్వారా రావాల్సిన పైసలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో కావటి యాదగిరి, సురుగు రమేష్, సోమయ్య, ఎల్లయ్య, మల్లేశం, ఉదయ్, ఉప్పలయ్య, అంజయ్య, జయమ్మ, శ్రీనివాస్, నర్సి రెడ్డి, భాస్కర్, కవిత, మల్లేష్, రాములు తదితరులు ఉన్నారు.

## 19న అవగాహన సదస్సు

*జనగామ, జనవరి17 (ప్రభాతవార్త :*

ఈ నెల 19వ తేదిన డీడీవోలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య తెలిపారు. జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులకు ఆదాయపన్ను శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న ఉదయం కలెక్టర్ కార్యాలయంలోని ఆడిటోరియంలో ఈటిడిఎస్ ఫైలింగ్ ట్యాక్స్ చెల్లింపులపై ఈసదస్సు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కావున అన్ని శాఖల అధికారులు డీడీవోలతో పాటు ట్రెజరీ, ఆడిట్ అధికారులు తప్పనిసరిగ హాజరుకావాలని సూచించారు.

## పెండింగులో ఉన్న అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

*గార్ల, జనవరి17 (ప్రభాతవార్త:*

గార్ల, డోర్నకల్ మండలాలకు చెందిన అనేక సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు విడుదలచేసి పనులు పూర్తిచేయాలని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య కోరారు. పెండింగులో ఉన్న పనులు పూర్తి చేయాలని కోరుతు డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు. ప్రభుత్వ ఛీప్‌విప్ రామచందర్‌నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమాలలు, శాలువాలతో సన్మానించి వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రెండు మండలాలకు చెందిన పెండింగు అభివృద్ధి పనులు రోడ్లు, చెక్‌డ్యాములు, హైలెవల్ బ్రిడ్జినిర్మాణం, జీవంచిపల్లి నుండి బుద్దారం తండా వరకు రోడ్డు, చెక్‌డ్యాం సౌకర్యం, రాంపురం, మద్దివంచ, గొల్లచర్ల, కురవి వైపుగా రోడ్డు సౌకర్యములు, గార్ల రాంపురం పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, సీతారాంప్రాజెక్టు రైతుల భూముల పెండింగులో ఉన్న బిల్లులు, బుద్దారం, డోర్నకల్‌కు కలుపుతు ఉన్న రోడ్ల సౌకర్యాలు తదితర సమస్యలు పెండింగులో ఉన్నాయని వెంటనే పరిశీలించి అమలు అయ్యేవిధంగా ప్రభుత్వంతో కృషి చేయాలని ఆయన కోరారు. ఈవిషయమై ఎమ్మెల్యే స్పందించి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో చర్చించి సలహా మేరకు వరంగల్, ఖమ్మంజిల్లాల మంత్రులను కలిసి పెండింగులో ఉన్న అభివృద్ధి పనులు కొనసాగేటట్లు తనవంతు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారని సీనియర్ నాయకులు వెంకట్రామయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో మోహన్‌రావు, రైతులు, నాయకులు, ప్రముఖులు, తదితరులు ఆయన వెంట ఉన్నారు.




## యాదవులకు గొర్ల పంపిణి చేపట్టాలి

*గార్ల, జనవరి17 (ప్రభాతవార్త:*



గత తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డిడిలు చెల్లించిన యాదవులు, గొల్లకుర్మలకు గొర్లు పంపిణి చేపట్టాలని జిల్లా భారతీయ జనతాపార్టి నాయకురాలు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టి నాయకులతో కలిసి యాదవసంఘం నాయకులను కలిసి వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకొని ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు గత యేడాది బిఆర్ఎస్ ప్రభుత్వం యాదవులకు, గొల్లకుర్మలకు 80శాతం సబ్సిడిపై గొర్లు పంపిణి చేస్తామని చెప్పగా సుమారు 43వేల రూపాయలు డిడి తీయడం జరిగిందన్నారు. డిడిలు చెల్లించి సంవత్సరం గడిచినా బిఆర్ఎస్ ప్రభుత్వం పంపిణి చేయకుండా యాదవకులస్తులను మోసం చేసిందని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత మాటలు కాకుండా ఈకాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా డిడిలు చెల్లించి ఎదురు చూస్తున్న యాదవులు, గొల్లకుర్మలకు వెంటనే గొర్లు పంపిణి చేసి ఆదుకోవాలని ఆమే డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీతంపేట బిజెపి నాయకులు వీర్య, కల్‌పతి, పూర్ణయ్య, యాదవసంఘం నాయకులు జక్కుల రమేష్, ఉపేందర్, లబ్దిదారులు, తదితరులున్నారు.

## ఇంటింటికి శ్రీరామమందిర కలశఅక్షితలు వితరణ

*గార్ల, జనవరి17 (ప్రభాతవార్త:*



అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట కమిటి నుండి అందిన శ్రీరామజన్మభూమి కలశఅక్షితలు మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం పంచాయితీలో సర్పంచ్, శ్రీరామచంద్రస్వామి కమిటి, ప్రముఖులు, బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణి చేశారు. బుధవారం పినిరెడ్డిగూడెం గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో అయోధ్య శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కలశఅక్షితలను పూజలు నిర్వహించి ఇంటింటికి ప్రతిఇంటికి అందించేందుకు సిద్దం చేశారు. ఈసందర్భంగా భక్తులు, మహిళలు ప్రత్యేక దుస్తులు, ధరించి ప్రసన్నాయి మేళతాళాలు, డిజె రాముడు పాటలతో కోళాటాలు వేస్తు జైశ్రీరాం జైశ్రీరాం అంటు నామస్మరణలతో ఇంటింటికి వెళ్లి అక్షితలు పంపి చేస్తు వాటి విశిష్టతను వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ జ్యోతి నర్సింహనాయక్, బిజెపి నాయకులు దేవా, శ్రీరామచంద్రస్వామి కమిటి, ప్రముఖులు ఇందుర్తి వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, పులిచితల వీరారెడ్డి, బండలఅప్పిరెడ్డి, నూనావత్ నరసింహనాయక్, టీక్యా నవీన్‌నాయక్, మల్లేష్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, ప్రసాద్, సైదయ్య, మంగిలాల్, కొండల్, వీరేష్, వెంకటరమణ, తదితరులున్నారు.

## యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*గార్ల, జనవరి17 (ప్రభాతవార్త:*



తెలంగాణ యాదవ సంఘం మండల వర్కింగ్ ప్రసిడెంట్ చెవుల మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సై ఎస్. జీనత్‌కుమార్ పాల్గొని సంఘం జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘం నాయకులకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు, గౌరవ సలహాదారులు శ్రీనివాసయాదవ్, నాయకులు జడశ్రీను యాదవ్, ముంగిరాములు యాదవ్, తదితరులున్నారు.




# రెండు పంటలకు సమృద్ధిగా నీరందించాలి

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త**

గత ప్రభుత్వం నియోజకవర్గంలో మూడు నాలుగు సంవత్సరాలు ఇరిగేషన్ సర్క్యూట్ ప్లాన్ ప్రకారం గోదావరి జలాలను తీసుకొచ్చి రెండు పంటలకు నీరందించామని అదేవిధంగా ప్రస్తుతం కూడా రైతులను ఇబ్బందులను పెట్టకుండా నీరందించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేమైన ఏజెన్సీని పెట్టుకొని సమగ్రమైన ప్రణాళిక ద్వారా సాగుకు గోదావరి నీళ్లను తీసుకొచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో లాగా రైతులకు సాగు నీళ్లు వస్తాయా? రావా? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఒక్కసారైనా అధికారులతో సమీక్షించారా? గతంలో పూడుకుపోయిన కాలువలకు పూడిక తీసి సమృద్ధిగా నీళ్లు, కాలవల ద్వారా పారించాం. నియోజకవర్గంలో ప్రతి ఎకరాలకు సరిపోను నీళ్ల అందించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఏనాడు నీళ్ల రావటం లేదని అడిగిన దాఖలాలు లేవు. పాఖాల గోదావరి జలాల ప్రాజెక్టు బూటకమన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు దేనిని బేస్ చేసుకొని తైబంది ఇస్తామని అంటున్నారో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలన్నారు. ప్రాజెక్టుల్లో నీటి నిలువలు ఉన్నప్పటికి, ఇప్పుడు ఎస్సీ రెస్పీ కాలువల ద్వారా నీళ్లు ఎందుకు రావటంలేదో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. ఎమ్మెల్యే సమీక్షించి 100 శాతం తైబంది కారు చేసి నార్లు పోసిన తర్వాత విష ప్రచారం చేస్తున్నారన్నారు. అసలు ఎన్ని ప్రాజెక్టులు ఉన్నాయో కూడా ఈ కాంగ్రెస్ నాయకులకు తెలియదన్నారు. నియోజకవర్గంలో డీబీఎం 38, 40, 48 ద్వారా 50 వేల ఎకరాల పై చిలుకు పంటలు సాగులో ఉండేవన్నారు. ఈ రోజు ఆ కాలువల ద్వారా నీరు ఎందుకు రావటం లేదు బోర్లు, బావులు, ఉన్న రైతులు కాలువ ద్వారా వచ్చే నీళ్ల వాడోద్దని అంటున్నారు. ఎందుకు?

పాఖాలకు నీల్లు తీసుకువస్తే కాళ్లు కడిగి నెత్తిన చల్లుకుంటామన్న నాయకులు ఈరోజు ఎక్కడికి పోయారన్నారు. నర్సంపేట నియోజకవర్గ




ఇరిగేషన్ అధికారే నీల్లు రావని, పంటలు వేసుకోవద్దనీ ప్రకటన ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే తక్షణమే నియోజకవర్గ సాగునీటిపై ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు విడుదల చేసి ప్రకటనలు, అధికారులు చెప్పే మాటలతో రైతులు అయోమయంలో ఉన్నారన్నారు. తైబంది నిర్ణయించిన అధికారులు తక్షణమే స్పందించి, బాధ్యత వహించి రైతులకు సమాదానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణగౌడ్, ఖానాపురం ఎంపిపి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, నాయకులు బండి రమేష్, గోనె యువరాజు, తోటకూరి రాజు, ఖానాపురం టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరామ్ నర్సయ్య పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా విగ్రహాల ఊరేగింపు వేడుకలు



**చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో మంగళవారం రాత్రి విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామి జాతర అంగరంగ వైభవంగా కొనసాగింది. చివరి రోజు లక్ష్మిచెన్నకేశవస్వామి విగ్రహాల ఊరేగింపు ఎంతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ పూజారి సముద్రాల సుదర్శణ చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, ఉపసర్పంచ్ బూర్గ రాజ శేఖర్‌ల ఆధ్వర్యంలో విగ్రహాలను తరళించారు. గ్రామంలో వాడవాడన విగ్రహాల ఊరేగింపు కొనసాగించారు. ఇందుకు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరళివచ్చారు. ఊరేగింపు వాహనాలకు ఎదురుగా వచ్చి నీళ్లను ఆరబోసి కొబ్బరికాయలు కొట్టి దీపాలతో స్వాగతించారు. స్వామివార్లను వేడుకొని మొక్కలు చెల్లించుకున్నారు.

**పోలీసుల బందోబస్తు..**

కాగా విగ్రహాల ఊరేగింపులో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గత సంవత్సరం జరిగిన జాతరలోని ఘటనలు దృష్టిలో ఉంచుకొని సీఐ హతీరామ్, ఎస్ఐ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు లేకుండా విగ్రహాల ఊరేగింపు ఎంతో ప్రశాంతంగా నిర్వహించారు. కాగా జాతర విజయవంతం కావడానికి సహకరించిన పోలీసులకు గ్రామస్తులకు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామ్, మల్లం సాగర్, మడబోయిన కుమారస్వామి, చీకటి వెంకన్న, రాకం వేణు, తాడెం ప్రభాకర్, అనుముల అశోక్, సాదెబోయిన రాజు, మల్లం వేణు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**దుగ్గొండి, జనవరి 17, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి, నారాయణతండా గ్రామంలో బుధవారం వికసిత్ భారత సంకల్ప యాత్రపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం జన్‌ధన్ యోజన సురక్ష బీమా జీవనజ్యోతి బీమా, అటల్‌పెన్షన్, స్వానిధి యోజన పథకాలను నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత రైతులు ఈ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ పృధ్విరాజ్, భరత్‌కుమార్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు శ్రీదేవి, జయరాణి, ఉపసర్పంచ్ తడుక కొమురయ్య, డీపీఎం కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రమేష్, దేవేందర్, బుచ్చిరెడ్డి, పావని, శేఖర్, రజిత, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మోపా సభ్యులు

**నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త**

ఇటీవల మండలంలోని బోల్లోనిపల్లి గ్రామానికి చెందిన బోల్ల సారంగపాణి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ మృతుని కుటుంబాన్ని మోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతిచెందిన మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. వీరి వెంట మోపా హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, నియోజకవర్గ కన్వీనర్ యాదగిరి, రాజు, చిరంజీవి, చేరాలు, ప్రవీణ్, మోపా మండల అధ్యక్షుడు రావుల కోటి, కార్యదర్శి మేకల మోహన్, స్థానిక మోపా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జయముఖిలో స్టూడెంట్ ఎన్‌బుల్‌మెంట్ ప్రోగ్రాం




**చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని ముగ్ధంపురంలోని జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐసీటీ అకాడమీ పేపాల్ ఆధ్వర్యంలో 21 రోజులుగా హాండ్స్ హాన్ ప్రోగ్రాం స్టూడెంట్ ఎనేబుల్మెంట్ ప్రోగ్రాంని 17-01 బుదవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ వీ.జానకి, తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ ఐసీటీ అకాడమీ హెడ్ బీ.గోపాల్, ఏసీటీ అకాడమీ తెలంగాణ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బుర్ర దినేష్, ఐసీటీ అకాడమీ రిలేషన్షిప్ మేనేజర్ గౌస్ పాషా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యలో ఐసీటీ యొక్క ఏకీకరణలోని వివిధ సమస్యల గురించి విద్యార్థులకు విమర్శనాత్మకంగా అవగాహన కల్పించే విధంగా కూడా ఈ కోర్సు రూపొందించబడిందని. ఈ కోర్సును పూర్తి చేసిన తర్వాత విద్యార్థులకు విద్యలో ఐసీటీ యొక్క అర్ధం, అవసరం ప్రాముఖ్యత అభివృద్ధి చెందుతున్న దోరణులతో డిమాండ్లకు అనుగుణంగా విద్యార్థులు తమను తాము పెంచుకోవడానికి ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ వీ.జానకి, కళాశాల ప్రెసిడెంట్ సీహెచ్ నర్సింహారెడ్డి, కళాశాల డైరెక్టర్ డా.సీహెచ్ వాహినిదేవి, కళాశాల యాజమాన్యం జీ.శంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరావు, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.ఈ.శ్రీరాం, కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పవర్ బి.ట్రైనర్ మల్లికార్జున మాదవేంద్రసింగ్, కళాశాల వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వేరుశనగ చిరుసంచుల కార్యక్రమంపై అధికారుల సందర్శన



**నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త**

జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద వేరుశనగ చిరుసంచుల క్షేత్రంపై జిల్లా వ్యవసాయ అధికారుల సందర్శణ బుధవారం జరిగింది. ఇందులో భాగంగా మండంలోని కొండాపూర్, కన్నారావుపేట గ్రామాలలో, నల్లబెల్లి మండలంలో జాతీయ ఆహార భద్రత పథకం కింద సరఫరా చేసిన వేరుశనగ మినికిట్ ప్రదర్శన క్షేత్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి బి.ఉషా, ఎన్ఎఫ్ఎస్ఎం ఉమ్మడి జిల్లా కన్సల్టెంట్ బి.సారంగం, వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్‌లు సందర్శించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. వేరుశనగ పంటలో ప్రస్తుతం ఎకరాకు 200 కిలోల జిప్సమ్‌ను వేసుకుంటే కాయల సైజ్ బాగా పెరిగి నాణ్యమైన గింజలు వస్తాయని వారు రైతులకు సూచించారు. ఈ సాగులో ఆకు ముడత పురుగు నివారణకు క్లోరో ఫైరిఫాస్ 500ల మిల్లీలీటర్లు లేదా ఎసిఫేడ్ 300 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పంటపై పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా మొక్కజొన్న పంటలో వచ్చే అనేక రకాల తెగుళు నివారణకు రైతులకు సస్యరక్షణకు సంబంధించిన మందుల వాడకంపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు వ్యవసాయ శాఖ సూచనల మేరకు ఏ పంట సాగు చేసిన అధిక దిగుబడులు పొందవచ్చని వారు పేర్కొన్నారు. వీరి వెంట ఆయా గ్రామాల ఏఈవోలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఉద్యోగ నియామకాలకు ప్రత్యేక్షంగా ఇంటర్వ్యూలకు హాజరు

టేకుమట్ల, జనవరి 17, ప్రభాతవార్త

108 ఈ.యం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్‌నందు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఇఎంటి) ఉద్యోగాల కొరకు ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా హనుమకొండ కలెక్టర్ ఆఫీస్‌లో ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాల 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్‌లను, ఒక జిరాక్స్ సెట్‌ను వెంట తీసుకుని ప్రత్యక్ష్యముగా ఇంటర్వ్యూకు తేదీ 19.01.2024 శుక్రవారం రోజున హనుమకొండ కలెక్టర్ ఆఫీస్ రూమ్ నెంబర్ జి 32లో హాజరు కాగలరు. విద్యార్హతలు, బి.యస్సి, లైఫ్ సైన్స్. బీ.యస్సీ నర్సింగ్, జి.యన్.యం, ఏఎన్ఎం, బీఎస్సీ, యంఎల్‌టి వయస్సు 18, సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు కలిగి ఉండాలి సెలక్ట్ అయిన అభ్యర్థులు



తప్పనిసరిగా మొదటి మూడు నెలలు హైదరాబాద్‌లో పని చేయవలసి ఉంటుందని ఉమ్మడి వరంగల్ జిల్లాల 108 సేవల ప్రోగ్రాం. మేనేజర్ శివకుమార్ తెలిపారు. సమయం ఉదయం 9.30 నుండి 2.30 వరకు పూర్తి వివరాలకు ఈ కింది నెంబరు 9154269788 కు సంప్రదించలరని ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ అన్నారు.

## గ్రామ అభివృద్ధి యూత్‌కమిటి ఏర్పాటు

గార్ల, జనవరి17 ప్రభాతవార్త:

గ్రామం అన్నిరంగాల్లో అభివృద్ధియే లక్ష్యంగా మండల పరిధి మద్దివంచ గ్రామంలో పార్టీలకు అతీతంగా మద్దివంచ నూతన యూత్ కమిటిని ఎన్నుకున్నారు. మంగళవారం గ్రామంలోని యువత సమావేశమై నూతనంగా ఎన్నుకున్న యూత్ కమిటిలో అధ్యక్షులుగా తోకల వెంకటేష్, ముఖ్య సలహాదారులు చిర్ర రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా కుషిని పవన్‌కుమార్, ఇరుగు వినోద్‌కుమార్, సయ్యద్ జలీల్‌పాష, లక్కం వినయ్‌కుమార్, బైరోజి భాస్కరాచారి, దూపాటి సంతోష్, చిర్ర రఘు, కార్యదర్శులుగా ఆరుద్ర రమేష్, మహ్మద్ ఆఫీజ్, ఇరుగు వెంకటేష్, గౌని ప్రసాద్, క్రమశిక్షణ కమిటి మెంబర్లు బొడ్డు రమేష్, ముంగి సాయికుమార్, బాణోత్ వెంకటేష్, ఇరుగు నాగరాజు, సభ్యత్వ కమిటిగా ఇరుకు అనిల్, దబ్బా నాగరాజు, బైరోజ్ వీరభద్రచారి, వల్లా మనోజ్‌కుమార్, బండి సాయికుమార్, సలహాకమిటి మెంబర్లు నహీమ్, చిర్ర తిరుమలరావు, మాగం లోకేష్, మునగాల మహేష్,లను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్బంగా నూతనంగా ఎంపికైన యూత్అధ్యక్షులు తోకల వెంకటేష్‌మాట్లాడుతు గ్రామంలోని ప్రధాన సమస్యలు, ప్రజలు తీవ్రంగా ఎదుర్కోంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం మావంతు కృషి చేసి గ్రామఅభివృద్ధికి తోడ్పడుతామన్నారు.

## గోదాదేవి రంగనాధస్వామి కళ్యాణమహోత్సవం

మహబూబాబాద్‌రూరల్,జనవరి17,ప్రభాతవార్త



మండలంలోని రెడ్యాల గ్రామంలో స్థానిక సర్పంచ్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి-బిందు దంపతుల ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాధస్వామి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామంలో మూడవసారి ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు, రైతులు పాడిపంటలతో సంమృద్ధిగా ఉండాలని వేడుకున్నట్లు వెన్నం శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గ్రామస్థులు, ప్రముఖులు ఆనందోత్సవాలతో, భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కళ్యాణోత్సవానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లూరి కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వంటికొమ్ము యుగందర్‌రెడ్డి, మరిపెడమండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీర్‌రెడ్డి, సురేందర్, స్వర్ణలత,బొడ్డుపెల్లి ఉపేందర్, మంగిలాల్, జిల్లా, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## పోటీ ప్రపంచంలో 'వార్త'కు ప్రత్యేక స్థానం

### వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సింగరేణి జీఎం(పర్సనల్) వెల్ఫేర్ బసవయ్య

కొత్తగూడెం, ప్రభాతవార్త:

ప్రస్తుత పోటీప్రపంచంలో వార్త దిన పత్రికకు ప్రత్యేక స్థానం ఉందని కొత్తగూడెం జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్‌సి కె.బసవయ్య అన్నారు. బుధవారం ఆయన చాంబర్‌లో 'వార్త' నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త సేకరణలో అహర్నిశలు శ్రమిస్తున్న పాత్రికేయులను అభినందించారు. ప్రతి రోజు వార్త దినపత్రికలో ప్రచురితమయ్యే కథనాలు ఎంతో ఆసక్తిగా ఉంటాయని పేర్కొన్నారు. తాను వార్త దనపత్రిక పాఠకుడినని ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా నిలుస్తూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న పాత్రికేయులను యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేస్తూ విలువలతో కూడిన వార్తలను నిజానిజాలను నిగ్గుతేలుస్తూ ముందుకుసాగాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్.కె ఏజీఎమ్(పర్సనల్), బి.శుశీల్‌కుమార్ డీవైపీఎమ్, కె.శ్రీనివాస్ పీవో, వరప్రసాద్ వెల్ఫేర్ పీఏ, వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ తీర్థ మహా అభియాన్

### పాల్గొన్న వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు

పోచమ్మ మైదాన్, జనవరి 17, ప్రభాతవార్త



అయోధ్యలో శ్రీ రామచంద్రుని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశంలో వారం రోజుల పాటు ప్రతి గ్రామం, నగరం, పుణ్య క్షేత్రాలు, మతపరమైన పర్యాటక ప్రదేశాలు, దేవాలయాలు ఆస్పత్రులు, పాఠశాలలు, రోడ్లు, వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయాలని భారత ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఈ మేరకు తీర్థ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం వరంగల్ చౌరస్తాలో ఆరాపు వారి అత్యంత ప్రాచీన ప్రసిద్ది గాంచిన స్వయంభువుగా వెలసిన కాశీ విశ్వేశర స్వామి ఆయలయాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి జిల్లా నాయకులు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

ఐనవోలు,ప్రభాతవార్త

ఐనవోలు నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గైకడి అనిల్‌కుమార్‌ను మండల బిఆర్ఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఎస్సైని కలిసిన వారిలో మండల కో ఆప్షన్ మెంబర్ గుంషావలీ,దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసి బాబు,ఆత్మ డైరెక్టర్ కట్కూరి రాజు,తదితరులు ఉన్నారు.



## మల్లన్న ఆలయంలో మహా సంప్రోక్షణ

ఐనవోలు,ప్రభావార్త



ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం అర్చకులు మహా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఉదయం స్వామివారికి గణపతి పూజ, పున్యహవచనం, మహాన్యాస పూర్వకశత రుద్రాభిషేకం, అన్నపూజ,మంత్ర తీర్ద ప్రసాద వితరణ నిర్వహించారు.అలాగే కూనూర్ శ్రీమల్లికార్జునస్వామి దేవస్థానం నుండి స్వామివారికి అమ్మవార్లకు పట్టువస్త్రాలు తీసుకొచ్చి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు,ఆలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,వేదపారాయణదారు గట్టు పురుషోత్తమశర్మ, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్‌శర్మ,శ్రీనివాస్,అర్చకులు నందనం మధుశర్మ, భానుప్రసాద్, నరేష్‌శర్మ,ఉత్సవ కమిటీ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక, జనవరి 17, ప్రభాతవార్త

బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో అమరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుర్సం రాంమూర్తి బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. రాం మూర్తి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాధం, పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల రవీందర్ రెడ్డి, తోలెం అర్జున్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు, నిత్యావసరాలు పంపిణీ

పినపాక, జనవరి 17, ప్రభాతవార్త



ఉప్పాక గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు, స్వెటర్లు, బొమ్మలు, సబ్బులు, పేస్టులు, పౌడర్లు, స్నాక్స్, గిఫ్ట్ ప్యాకెటర్లను సర్పంచ్ పూనం సుజాత బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి పాఠశాలకు , తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక చర్చ్ పాస్టర్ నూప ఇశ్రాయేల్, పాస్టర్ వందా సుందర్‌రావు, సంస్థ ప్రతినిధులు స్టీఫెన్, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# యుద్ధ సైనికుల్లా పనిచేయాలి

## -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్



మరిపెడ,జనవరి17,ప్రభాతవార్త

త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యుద్ధ సైనికుల్లా పనిచేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులైన మూడు సంవత్సరాలు దాటిన వారందరిని ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయించే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా చూసుకుంటానన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్‌పార్టీకి కొండంత అండ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, సీనియర్ నాయకులు కాలం రవీందర్‌రెడ్డి, కోట వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఉప్పలయ్య, షేక్ అప్జల్, ఎండి అజీజ్‌పాషా, ఎండి అప్సర్, రవికాంత్, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీలతలక్ష్మినారాయణ, కృష్ణమూర్తి, వెంకన్న, శంకర్, శ్రీను, పర్శురాములు, షేక్‌షాన్వాజ్, వెంకట్‌సాయి, సురేష్, వెంకన్న పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలి



మహబూబాబాద్ రూరల్,జనవరి17,ప్రభాతవార్త

టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11,12తేదీలలో ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యావైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత పిలుపునిచ్చారు. బుధవారం సంబందిత పోస్టర్‌ను జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం 2020 ప్రైవేటీకరణను బలోపేతం చేస్తూ ప్రజాస్వామ్యం, స్వామికవాదం, లౌకికతత్వం, ఫెడరలిజం లాంటి రాజ్యాంగ లక్షణాలకు తిలోదకాలు ఇచ్చే విధంగా ఉందన్నారు. విద్యను ఉమ్మడి జాబితా నుండి తొలగిస్తూ కేంద్రం గుప్పిట్లోకి తీసుకునే కుట్ర జరుగుతుందన్నారు. సెలబస్ హేతుబద్దీకరణ పేరుతో విద్యలో అశాస్త్రీయ అంశాలను చేర్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాల నిర్లక్ష్య విధానాల వల్ల ఏళ్లతరబడి అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలన్ని పరిష్కారం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు బలాష్టి రమేష్, బొల్లం శ్రీనివాస్, కొమిర ఉప్పలయ్య, సోమ విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, మల్లెల సాంబయ్య, వేదగిరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు





మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి17,ప్రభాతవార్త

మహబూబాబాద్‌జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేసి బుధవారం ఘనంగా నిర్వహించినట్లు క్యూన్యూస్ రిపోర్టర్ ఇసంపెల్లి సాయికుమార్ తెలిపారు. తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకల సందర్భంగా సాయికుమార్ తన స్వంత ఖర్చులతో పేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోషల్‌మీడియాలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి సమాజంలో నిజాలను నిర్భయంగా వెలికి తీసిన తీనార్మర్ మల్లన్న మీడియా సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నీతికి, నిజాయితీకి మారుపేరు తీన్మార్ మల్లన్న అని, ఎంతోమందికి ఆదర్శమూర్తి అని అన్నారు. నిరుపేదలకు ఇల్లులేని వారికి ఇళ్లు, నిరుపేద విద్యార్థులకు కళాశాల ఫీజులు, ఆసుపత్రి ఖర్చులకు సహాయం ఇలా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని అన్నారు. అనంతరం దళితహిందు పరిషత్ రాష్ట్ర కార్యనిర్వహక్ గొర్రె చిట్టిబాబు మాట్లాడుతూ సమాజం అవినీతి పరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న మల్లన్నను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నిత్యం ప్రజల సమస్యలపై తపించే గొప్ప మానవతావది అది మల్లన్న అని, ఎవరికి ఏ ఆపద వచ్చినా అన్నా అంటే నేనున్నాను అని వారికి అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు. సమాజంలో ఇలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని వారిలో మల్లన్న ముందువరుసలో ఉంటారని అలాంటి వారికి మనం అండగా ఉండాలన్నారు. తీన్మార్ మల్లన్న ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, ` పెనుగొండ రామారావు, రిపోర్టర్ సతీష్, సామాజిక కార్యకర్తలు, సీనియర్ పాత్రికేయులు వేణు, రాజేష్, జనార్ధన్, గోవర్ధన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన వెన్నం శ్రీకాంత్‌రెడ్డి



మహబూబాబాద్‌రూరల్,జనవరి17,ప్రభాతవార్త

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్న తీరును టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రెడ్యాల సర్పంచ్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అభివర్ణించారు. బుధవారం మండలంలోని రెడ్యాల గ్రామంలో ఆయన నివాసంలో వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆరుగ్యారెంటిల పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని ఆయన కోరారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనితీరును ప్రజలు హర్షిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ ఆవిష్కరణలో నర్సింగ శ్రీనివాస్, చాంద్ పాషా, వార్త రూరల్ రిపోర్టర్ చక్రధర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# సీతారామచంద్ర స్వామి దేవాలయంలో చోరి



మరిపెడ,జనవరి17,ప్రభాతవార్త

మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి చోరి జరిగింది. స్థానికులు, ఆలయ అర్చకులు తెలిపిన వివరాల ప్రకారం 150ఏళ్ల చరిత్ర కలిగిన తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్దిగాంచిన దేవాలయం అని ఈ దేవాలయంలో గతంలో నాలుగు విగ్రహాల చోరికి దుండగులు పాల్పడ్డారన్నారు. ఈ క్రమంలోనే మంగళవారం అర్ధరాత్రి ఆలయం వెనుకభాగంలో ఉద్యానవన ప్రదేశం నుండ దుండగులు లోనకు ప్రవేశించి స్టోర్ రూం తాళాలు పగులగొట్టి గరుడ వాహనం, ఆంజనేయస్వామి విగ్రహం, శేషవాహనాన్ని దుండగులు అపహరించినట్లు వారు తెలిపారు. వీటి బరువు సుమారు 2కేజీలు ఉంటుందని వాటి విలువ రూ.2లక్షలు ఉంటుందని వెల్లడించారు. ఆలయ అర్చకుల పిర్యాదు మేరకు మరిపెడ ఎస్సై తహెర్‌బాబా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ముగిసిన సంక్రాంతి సంబరాలు



మరిపెడ,జనవరి17,ప్రభాతవార్త

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో వాసవిక్లబ్ అధ్యక్షుడు గర్రెపల్లి వెంకన్న ఆధ్వర్యంలో గత మూడురోజులుగా ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు నిర్వహించారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలో ఆర్యవైశ్య భవనం ఆవరణలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా పేద బడుగు బలహీన వర్గాల వారికి ఆర్థికంగా చేయూతనందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ సెక్రటరీ వుల్లి విజయ్‌కుమార్, ట్రెజరి వంగవీటి కిరణ్, పుప్పల నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, సత్యం, కృష్ణ, భరత్, నాగేశ్వర్‌రావు, భద్రయ్య, శ్రీనివాస్, నాగయ్య, సుధాకర్, నగేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శారదనర్సింగ్ హోమ్ సూపర్‌స్పెషాలిటి హాస్పిటల్ ప్రారంభం



మహబూబాబాద్,జనవరి17,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని స్థానిక రెడ్డి బజార్‌లో డాక్టర్ వీరన్న సారథ్యంలో శారధ నర్సింగ్‌హోమ్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్‌ను బుధవారం జిల్లా ప్రిన్సిపల్ జెడ్జి చంద్రశేఖర్‌ప్రసాద్, ఎమ్మెల్యే మురళినాయక్‌లు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించినప్పుడే వారి మనసుల్లో నిలిచిపోతారని అన్నారు. ఇంతకు ముందు మెరుగైన వైద్యం అందాలంటే సుదూర ప్రాంతాలైన వరంగల్, ఖమ్మం వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు ఆ ఇబ్బంది లేదని ఇక్కడే అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ నెహ్రు, వివిధ ఆసుపత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు

నెల్లికుదురు, జనవరి 17, ప్రభాతవార్త

మండలంలోని నైనాల గ్రామంలో పెరుమాండ్ల జగన్నాథం మెమోరియల్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో గత 42 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబురాల్లో భాగంగా సోమ, మంగళ వారాల్లో సంక్రాంతి సంబురాలను నిర్వహించినట్లు నిర్వాహకులు పెరుమాండ్ల తిలక్ బాబు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.....సంక్రాంతి సంబురాల కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు,డ్యాన్సు పోటీలు నిర్వహించడంతో పాటు గత విద్యాసంవత్సరం 10వ తరగతిలో గ్రామానికి చెందిన మెరిట్ సాధించిన విద్యార్థులకు బహుమతులకు అందచేసినట్లు తెలిపారు.కాగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ జ్యోత్స్న ప్రియ చేతుల మీదుగా ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి సుందరపల్లి అపర్ణ,డ్యాన్సులో ప్రథమ బహుమతి పెరుమాండ్ల హసిని,మెరిట్ విద్యార్థుల్లో పెరుమాండ్ల వర్షినిలకు బహుమతులు అందచేశామన్నారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా పి యాదగిరి,ఏ యుగేందర్, నగేష్ బాబు,రవి,బిక్షపతిలు వ్యవహరించగా, పెరుమాండ్ల జగన్, రామరాజు సమ్మయ్య,రాజు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.



## తొర్రూరు వార్త

### హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

పెద్దవంగర,జనవరి17,ప్రభాతవార్త



మండలంలోని కొరిపెల్లి గ్రామంలో ఇటీవల దీపక్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన దండగులను బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం కొరిపెల్లి గ్రామానికి అత్తవారి ఇంటికి వచ్చిన దీపక్‌రెడ్డిపై పథకం ప్రకారం నలుగురు నిందితులు సాకి సాయికుమార్ తండ్రి యాకయ్య, సాకి మహేష్ తండ్రి యాకయ్య, సాయి యాకయ్య తండ్రి లింగస్వామి, సాకి రాములు తండ్రి లింగస్వామిలు విచక్షణ రహితంగా దాడి చేసినట్లు తెలిపారు. అతని బార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై తెలిపారు.

### మారాయిగూడెంలో అగ్నిప్రమాదం

-అగ్నిప్రమాదంలో దగ్ధమైన పూరిల్లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో కారం రామకృష్ణకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ అగ్నిప్రమాదంలో సుమారుగా రూ.5లక్షల వరకు ఆస్తినష్టం సంబవించినట్లు బాధిత కుటుంబసభ్యులు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదవశాత్తు





మంటలు చెలరేగి పూరి గుడిసెకు నిప్పంటుకుంది. దీంతో క్షణాల్లో మంటలు ఇంటి చుట్టూరా వ్యాపించాయి. ఇటీవల తాను పండించిన పత్తిని తీసి ఇంట్లో ఉంచాడు. ఈ అగ్నిప్రమాదంలో పత్తితో పాటు ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహూతి అయ్యాయి. చుట్టుపక్కల ప్రజలు మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా అదుపులోకి రాలేదు.

### యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎంపిక

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బుధవారం ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం సారపాక సుందరయ్య నగర్ కాలనీలో బూర్గంపహాడ్ మండలంలోని ఆయా గ్రామాల్లో సేవ చేస్తున్న సేవకులు పాస్టర్స్ కూడుకొని బూర్గంపహాడ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్‌గా నూతనముగా ఏర్పాటు చేశారు. సమాజంలో సేవ సోషల్ యాక్టివిటీ చేయుటకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన కమిటీకి అధ్యక్షులుగా పాస్టర్ సిహెచ్.జాన్సన్, సెక్రెటరీగా కే.మహేష్, ట్రెజరర్‌గా కళ్యాణ్‌కుమార్‌ని మిగతా కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఈ మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందరి సహకారంతో చేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో చాలా మంది పాస్టర్స్ పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే పాయంను కలిసిన పెరిక సంఘం నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్) నందు మణుగూరు మండల పెరిక సంఘం అధ్యక్షులు చిట్టి మల్లేష్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం నాయకులు అటిక భిక్షం, బొలిశెట్టి గోపాలకృష్ణ, బండారి వెంకన్న, ఎగ్గడి నర్సింహారావు, అప్పన సురేష్, ఆకుల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### మేముసైతం కుట్టు మిషన్లు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :

మణుగూరు మండల కేంద్రంలోని 220 సబ్ స్టేషన్ ఏరియా ఎంఎస్ఆర్ నగర్ నందు మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు పసునూరి భాస్కర్, పసునూరి ఆశారాణి, కన్వీనర్ దోసపాటి నాగేశ్వరరావులు ముఖ్యఅతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా 16 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సెక్రటరీ మార్తి శ్రీనివాసరావు, రంగా శ్రీనివాసరావు, చిందుకూరి ఏడుకొండలు, రమ్య, మంగి మల్లిఖార్జున్, రమాదేవి, మేకల గోపి, స్రవంతి, సురేష్, వాసు, రామారావు, వాసవి, ప్రదీప్, కళ్యాణి, రమా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :

మణుగూరు మండలం పీవీ కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి గొల్ల రాజ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, పుచ్చకాయల శంకర్, కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, నామా వెంకటేశ్వరరావు, గట్టయ్య, బూర్గుల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం

అశ్వాపురం,జనవరి17,ప్రభాతవార్త.



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి తెలుగు ప్రజలను ప్రపంచానికి పరిచయం చేసిన తెలుగుదిగ్గజం స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గురువారం మండలకేంద్రంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు టిడిపి మండల అధ్యక్షుడు తుక్కూరి ప్రకాష్ తెలిపారు.అన్నదాన కార్యక్రమానికి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి


నెల్లికుదురు, జనవరి 17, ప్రభాతవార్త



ప్రమాధవశాత్తు ఆకేరువాగులో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.స్థానిక ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మండల కేంద్రానికి చెందిన మృతుడు గుండగాని ఐలయ్య (50) గత కొన్ని సంవత్సరాలుగా తాగుడకు బానిసై మద్యం సేవించేవాడని,దీనికి తోడు మృతునికి ఫిట్సు వచ్చేదని,ఈ విషయంలో తన భర్త ఐలయ్యను తాగుడు మానమని చెప్పినా వినేవాడు కాదని,నాతో తరచు గొడవపడ్తుండటంతో గత 20సంవత్సరాల క్రితం ఇద్దరు కుమారులను పట్టుకుని తన తల్లిగారి ఇల్లు రాయపర్తి మండలం పెరికేడులో కూలీనాలి చేసుకుంటు జీవిస్తున్నానని,ఈ నెల 15న చేపలు పట్టుకునుటకు ఆకేరువాగుకు పోగా, ప్రమాధవశాత్తు వాగులో పడటంతో మృతదేహాన్ని బుధవారం 17న గ్రామస్తులు వాగులో గుర్తించినట్లు నాకు చెప్పారని,నా భర్త మరణంపై ఎటువంటి అనుమానాలు లేవని భార్య గుండగాని యాకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### శ్రీసీతారామ ఆలయ నిర్మాణానికి తిప్పారెడ్డి సోదరులు భారీ విరాళం

అశ్వాపురం,జనవరి17,ప్రభాతవార్త.



మండల పరిధిలోని మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా శ్రీసీతారామ లక్ష్మణులు హనుమాన్ విగ్రహాల కు గ్రామానికిచెందిన దివంగత ఉపాధ్యాయుడు తిప్పారెడ్డి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి సరోజిని కుమారులు ప్రవాస భారతీయుడు రాంరెడ్డి,విద్యావేత్త విజయభాస్కర్‌రెడ్డి కవిత దంపతులు బుధవారం ఆలయ నిర్మాణకమిటి సభ్యులకు 3లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆలయనిర్మాణ కమిటీసభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయనిర్మాణ కమిటి చైర్మన్ మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి గ్రామపెద్దలు జాలె రామకృష్ణారెడ్డి దైద నారాయణరెడ్డి బండారు రవీందర్‌రెడ్డి వల్లభనేని వసంతరావు రణబోతుల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి

**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త**

గూడూరు మీదుగా నర్సంపేట నుండి మానుకోట వరకు ఉన్న జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఖాసిం కోరారు. మానుకోట మండలం కంబాలపల్లి వద్ద నాలుగు రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మండలంలోని చిన్నఎల్లాపురం శివారు హాముతండాకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా వారి బంధువులను ఖాసిం పరామర్శించారు. సమీప బంధువైన గ్రామ సర్పంచ్ బాలునాయక్‌తో మాట్లాడి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు మండలంలో ఎన్‌హెచ్ నిర్మాణం తర్వాత ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని, గతంలో మర్రిమిట్ట వద్ద జరిగిన ప్రమాదంలో కూడా ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు మృత్యువాత పడ్డారని, తాజా సంఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారని



ఆవేదన వ్యక్తం చేసారు. ఇవే కాకుండా తరచుగా చోటు చేసుకుంటున్న ప్రమాదాల్లో పలువురు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని, ఎన్‌హెచ్ అధికారులు ఇప్పటికైనా హైవేపే ప్రమాద నివారణ చర్యలకు శ్రీకారం చుట్టాలని, రోడ్డు వెంట ప్రమాద సూచికలను ఏర్పాటు చేసి అతి వేగంగా వెళ్లే వాహనాలపై స్పీడ్ గన్స్ పెట్టి ధృష్టి సారించాలని కోరారు.

## ఆలయ నిర్మాణానికి నిధులు ఇప్పించాలని వినతి



**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వ నిధులు ఇప్పించాలని ఆలయ ట్రస్టు ప్రతినిధులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు బుధవారం మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కొరకు దేవాదాయశాఖ ద్వారా రూ.50 లక్షల నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని, ఆలయ నిర్మాణ పనులు పర్యవేక్షించేందుకు ఇప్పటికే కమిటీని కూడా ఏర్పాటు చేసుకొని నిధుల కోసం వేచి చూస్తున్నట్లు వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రతినిధులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, కంకటి ఉప్పలయ్య, పూజారి శంకర్, బొల్లం సాంబమూర్తి, దార్ల రాములు, బొడ్డుపల్లి శ్రీనివాస్, సర్పంచ్ తులసీరాం పాల్గొన్నారు.

# శ్రీరాముడి అక్షితలు పంచిన బిజెపి రాష్ట్ర నేత



**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త**

అయోధ్యలోని రామాలయంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్టకు ముహూర్తం దగ్గర పడుతున్న తరుణంలో అక్కడి నుండి వచ్చిన అక్షితల పంపిణి కూడా ఊపందుకుంది. దాదాపు అన్ని గ్రామాల్లో శ్రీరాముడి పూజిత అక్షితలు ప్రతి ఇంటికి చేర్చే విధంగా రామజన్మభూమి క్షేత్ర ట్రస్టు ప్రతినిధులు, రామ భక్తులు ఉత్సాహంగా పని చేస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో కూడా బుధవారం అయోధ్య రాముడి అక్షితల పంపిణి కార్యక్రమం జరిగింది. బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా ఇంటింటికి అక్షితలు పంపిణి చేసారు. గ్రామంలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చెల్పూరి వెంకన్న, సుధీర్‌రెడ్డి, గుగులోతు రాంబాబు, మేర్గు మల్లయ్య, మేర్గు నరేష్, చెల్పూరి శ్రీశైలం, చెల్పూరి రాజు పాల్గొన్నారు.

## జంగాలపల్లిలో అక్షితల పంపిణి



**గంగారం, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని జంగాలపల్లి గ్రామంలో బుధవారం అయోధ్యరాముడి అక్షితలు పంపిణి చేసారు. హనుమాన్ భక్తులు, ఆలయ అర్చకుల ఆద్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి అక్షితలు అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ, భూక్య బాలు, బానోతు సుమన్, భూక్య రవి, మాలోతు హరిలాల్, అనిల్, బాలు, దీప్లా, బోజ్యు, బాలు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు దుప్పట్ల పంపిణి



**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని గాజులగట్టు గ్రామంలో రాబిన్‌హుడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద కుటుంబాల వారికి బుధవారం దుప్పట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పడిగె వసంతరమేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితాలు అందించేందుకు చేస్తున్న కృషికి తోడు స్వచ్ఛంద సంస్థలు సైతం పేదలకు అండగా ఉండేందుకు ముందుకు రావడం ముదావహమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలికట్టె వెంకన్నతో పాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పిడిఎస్‌ఎస్ స్వచ్ఛంద సంస్థ దుప్పట్ల పంపిణి

**కేసముద్రం, జనవరి 17, ప్రభాతవార్త**



మండలానికి చెందిన పిడిఎస్‌ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పలు కుటుంబాలకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు బనిశెట్టి విజయ్ వెంకటేష్ మాట్లాడుతూ మధ్యప్రదేశ్ నుండి వలసవచ్చి కేసముద్రంలో చేతి పనులు చేసుకుంటున్న కొన్ని పేద కుటుంబాల వారు సరైన బట్టలు లేక చలికి వణికిపోతున్న విషయం తెలుసుకొని ఈ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఇలాంటి ఇబ్బందులు, భాధల్లో ఉన్న పేదవారు ఉంటే వారికి కూడా తమ సహాయ సహకారాలు అందించడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. దేవుడు, ప్రజల ఆశీస్సులతో తమ సేవలను మరింత విస్తృత పరచేందుకు కృషి చేస్తామన్నారు.

## కేసముద్రం ఎఎంసి పర్సన్ ఇంచార్జిగా రాజు

**కేసముద్రం, జనవరి 17, ప్రభాతవార్త**



కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పర్సన్ ఇంచార్జిగా ఆ శాఖ డిడిఎం అజ్మీరా రాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పాలకమండలిని ఇటీవల ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో పర్సన్ ఇంచార్జిగా డిడిఎం రాజును నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేసారని, ఈ ఉత్తర్వులు బుధవారం సాయంత్రం తమకు అందాయని మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



*మహబూబాబాద్,జనవరి17,ప్రభాతవార్త*

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేప ట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధి కారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గణతంత్ర వేడుకలపై అధనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ భావం ఉపట్టిపడేలా ఘనంగా నిర్వహించాలన్నారు. జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ గౌరవవందనం పరేడ్ కార్యక్రమాలను పోలీస్‌శాక చేపట్టాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్యం నిర్వహణ మున్సిపల్ కమిషనర్‌కు సూచిస్తూ వేదికను పుష్పాలంకరణ చేపట్టాలని ఉద్యానశాఖ అధికారిని ఆదే శించారు. ముఖ్య అతిధులకు ఆహ్వాన పత్రాలు అందిం చడం, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమాలను రెవెన్యూశాఖ పర్య వేక్షించా లన్నారు. జిల్లా ప్రగతిపై రూపొందించే కాపి ఏర్పాట్లను సిపిఓ, డిపిఆర్ఓ చూడాలన్నారు. ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు చేయాలని తహశీల్దారుకు సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని పలు శాఖల అధికారులకు సూచించారు. అగ్నిమాపక యంత్రాన్ని సిద్దంగా ఉంచుకోవాలని ఫైర్‌శాఖ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా 108 వాహనాన్ని సిద్దంగా ఉంచుకోవాలని వైద్య శిభిరం ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారికి తెలియజేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖకు సూచించారు. వేడుకలు నిర్వహించే స్థలాన్ని అధికారులు సందర్శించి ట్రయల్ రన్ నిర్వహించాలని కలెక్టర్ ఆదే శించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి చెన్నయ్య, జెడ్పి సీఈవో రామాదేవి, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, ఉద్యాన శాఖ అధికారి సూర్య నారాయణ, విద్యుత్‌శాఖ అధికారి నరేష్, విద్యాశాఖ అధికారి రామారావు, సిపిఓ సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు..!

**మొదటి పేజి తరువాయి :**

మాట్లా డుతూ .. బుధ, గురు వారాలు భక్తులు సంఖ్య పెరుగు తుండడంతో ఇసుక పోస్తే రాలని విధంగా 2లక్షలకు పైగా దాటుతున్నారని, జాతర ఇంకా నెల రోజులే ఉందని, ముందస్తుగా మొక్కులు చెల్లిస్తు న్నారని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే బాధ్యత మీదే అవుతుందని అన్నారు. గతంలో కంటే ఈ సారి





పనులు బాగుం డాలని, పనుల్లో ఎక్కడ రాజీ పడేది లేదని సూచిం చారు. అంతే కాకుండా సెక్టోరియల్ నోడల్ అధికారులు ఏరియాల వైజ్‌గా పనిచేయాలని అన్నారు. అనంతరం దేవాదాయ శాఖ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ .. ఈ సారి నిర్వహించే జాతరను సమర్ధవంతంగా నిర్వ హించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సారి జాతర అని, ఎలాంటి లోటు పాట్లు జరగకుండా చూడాల న్నారు. ప్రతి పక్షాలకు ఎక్కడ తావి వ్వకుండా జాతర ఏర్పాట్లను వెనుక బడ`కుండా చూడాల్సిన బాధ్యత అధికారు లదేనని అన్నారు. అంతే కాకుండా కొందరూ రాజకీయ నాయకులు అవాక్కులు, చవాక్కులు ఆరోపించడం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వ హించుటకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని అన్నారు. మొదటగా ఇద్దరు మంత్రులను ఎండోమెంట్ అధికారులు, పూజార్లు, పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికారు. డోలు వాయిద్యాలతో దేవతలను సందర్శించి మొక్కులు చెల్లించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ అమ్మవార్లకు చీర, సారెలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, ఐటిడిఏ పీవో అంకిత్, ఎస్పీ అంజరేష్, ములుగు డీఎస్పీ రవీందర్, ఓఎస్డీ అశోక్‌కుమార్, ఏటూరునాగారం డీఎస్పీ సంకీర్త్, పస్ర సీఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాం త్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# యదేశ్చగా ఇసుక దందా

**-జంపన్నవాగు సమీపంలో తవ్వకాలు**

**-జేసీబీలతో తవ్వుతూ ట్రాక్టర్‌ల ద్వారా షాపులకు అమ్మకాలు**

**-పెద్ద చెర్వను సైతం కూల్చుతున్న దుండగులు**

**-చెట్లు కూలుతున్న అటవీ శాఖకు కనువిప్పు లేదా**

**-రెవెన్యూ అధికారులైతే జంపన్నవాగువైపే చూడరు**

**-లక్షల నిధులు సొమ్ము చేస్తున్న ఇసుక వ్యాపారం**

*మేడారం, ప్రభాతవార్త :*

మేడారం జాతర పనుల్లో భాగంగా అధికారులంతా నిమగ్నమై ఉన్నారు. ఇదే అదునుగా చూసుకుని స్థానికంగా గల కొందరు వ్యక్తులు జంపన్నవాగు సమీపంలోని ఇసుక నిల్వలపై కన్నేశారు. అడవిలోని ఇసుక నిల్వలను జేసీబీలతో తవ్వకాలు చేస్తూ ట్రాక్టర్‌ల ద్వారా తరలిస్తూ జాతర పరిసరాల్లో గల షాపులకు అమ్మకాలు చేస్తున్నారు. వారం రోజులుగా ఈ వ్యవహారం గుట్టుగా సాగు తుంది. దట్టమైన చెట్ల మధ్యలో గల ఇసుక నిల్వలను తవ్వుతూ తరలించడం పరిపాటిగా మారిందం టున్నారు. జంపన్నవాగు సమీ పంలో ఇసుక దందా వ్యవహారం నడుస్తుండగా జేసీబీ మిషన్‌ల శబ్దం, ట్రాక్టర్‌లు నడిచే శబ్దాలు బయటకు వినపడకుండా జంపన్న వాగులోని పనులు నడు స్తున్నాయి. వారం రోజులుగా మూడు పువ్వులు .. ఆరు కాయలుగా ఇసుక దందాను నడిపిస్తున్నారు. ఇసుక నిల్వల్లో పెద్ద పెద్ద చెట్లు ఉండగా ఆ చెట్లను మిషన్‌లతో కూలుస్తూ దుండగులు పాల్పడుతున్నారు. చెట్లు కూలుతున్న విషయం ఆనోటా ఈ నోటా వెలుగులోకి వచ్చింది. అటు అటవీ శాఖ అధికారులకు, ఇటు రెవెన్యూ అధికారులకు తెలిసింది. అడవులు పెంచాలని, హరితహారం పథకం ద్వారా ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతిష్టా త్మకంగా చేపట్టింది. ఒకవైపు చెట్లను పెంచుతుండగా కొందరు స్వార్ధ పరులు ఇసుకను తవ్వుతూ మానవాళి మనుగడకు జంతువుల బతుకు దెరువుకు దోహ దపడే చెట్లను కూల్చడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్ని స్తున్నారు. లక్షల రూపాయలు విలువ చేసే ఇసుకను తవ్వుతూ స్థానికంగా జాతర పరిసరాల్లో అమ్మకాల కోసం ఏర్పాటైన షాపులకు ఇసుకను పోస్తున్నారు. ట్రాక్టర్ ఇసుకకు రూ.500ల నుండి, పెద్ద షాపు అయితే రూ.1500ల వరకు తీసుకుని ఇసుకను విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా



ఆయా శాఖల అదికారులు స్పందించి చెట్లు కూలకుండా చర్యలు చేప ట్టాలని, అంతేకాకుండా ఇసుక నిల్వలు చేజారిపోకుండా ప్రభుత్వ ఆదా యానికి గండి పడకుండా కాపాడాలని, రెవెన్యూ అధికారులను కోరుతున్నారు.

# అసంక్రమిత వ్యాదుల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

*మహబూబాబాద్,జనవరి17,ప్రభాతవార్త*



మహబూబాబాద్‌జిల్లా జనరల్ హాస్పిటల్‌లోని అసంక్రమిత వ్యాదుల కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ.అంబరీష సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30సంవత్సరాలు పైబడిన వారందరిని స్క్రీనింగ్ చేయాలని, బిపి, షుగర్, క్యాన్సర్ వ్యాదులను గుర్తించి మందులు అందజేయాలన్నారు. కేసుల వివరాలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా ఫాల్ అప్ ట్రీట్‌మెంట్ చేయాలన్నారు. వ్యాదుల నిర్ధారణ, మందుల వివరాలు, రికార్డ్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, కమ్యూనిటి హెల్త్‌ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, కెవి రాజు, డిపిఓ రుక్ముద్దిన్, రమేష్, మోసిన్, డాక్టర్ సతీష్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రికలు

**మొదటి పేజి తరువాయి :**



ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధి పత్రికలని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాటి పాత్ర కీలకమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుదవారం రాత్రి హన్మకొండలోని మంత్రి నివాసంలో వార్త తెలుగు దినపత్రిక 2024 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాఠకుల ఆదరణ పొందుతూ... ముందుకు దూసుకెళ్తున్న వార్తదినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా వారధిగా పనిచేయాలని కోరారు. వార్త దినపత్రిక తనదైన ఒరవడిలో వార్తలను ప్రచురిస్తూ అందరి మన్ననలను పొందుతుందన్నారు. వార్త క్యాలెండర్‌ను తాను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా సమస్యల సాధనకై అనునిత్యం పాటుపడుతూ ప్రజల పక్షాపాతిగా నిలిచిందన్నారు. వార్త దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ ప్రజల పక్షాపాతిగా ముందుకు సాగుతోందని పత్రికలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా పత్రికల పోటీ విధానాన్ని తట్టుకొని 28 వసంతాలు పూర్తి చేసుకున్న పత్రిక అని కొనియాడారు. వార్త పత్రిక ప్రజల ఆధారాభిమానాలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బ్యూరో సోమిడి అంజన్‌రావు, పరకాల ఆర్సీ ఇంచార్జి నేరేళ్ల పరుశురామ్, పాత్రికేయులు బొమ్మ అశోక్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 20లోపు గురుకుల ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

*నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త*

టీఎస్‌డ బ్ల్యూఆర్‌ఇఎస్, టీటీడబ్ల్యూఆర్‌ఇఐఎస్, ఎంజేపిటీబీసీడబ్ల్యూ ఆర్‌ఇ ఐఎస్, టీఆర్‌ఈఐఎస్ గురుకులాల్లో 2024-25వ విద్యా సంవత్స రానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశం కొరకై దరఖాస్తులకి ఆహ్వానం పలుకుతున్నాట్లు నర్సంపేట సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. కుమారస్వామి తెలియ జేశారు. ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు 20-01-2024 చివరి తేది అని రూ.100 రూపాయలు రుసుము చెల్లించి దర ఖాస్తు చేసుకోవాలని 2023-24లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఈ ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష తేది 11-02-2024 ఆదివారం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించబడుతుంది కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నామన్నారు.